
సోమవారం 9 సెప్టెంబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 100 రోజుల లక్ష్యాలపై దృష్టిపెట్టండి



- త్వరితగతిన మౌలిక వసతుల కల్పన
- టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు కొలుసు ఆదేశం

7



# వరద పరిస్థితిని గవర్నర్‌కు నివేదించా

- ప్రభుత్వ సహాయక సంతృప్తి వ్యక్తం చేసిన గవర్నర్
- మళ్లీ వర్షాలపై శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు అప్రమత్తం
- చెరువులు, కాల్వలకు గండ్లు పడకుండా చూడాల్సిన అవసరం
- వాసర్ ల్యాబ్స్ డేటాతో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం
- ఇప్పటికే 1.1 లక్ష కుటుంబాలకు నిత్యావసరాలు అందించాం
- టెక్నాలజీతో బాధితులకు అండగా నిలుస్తున్నాం
- శానిటైజేషన్‌ను సైతం ఆడిటింగ్ చేసే పరిస్థితికి వచ్చాం.
- మాపై ప్రజలకున్న విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం
- గత ఐదేళ్లలో అన్ని డ్రెయిన్లనూ గాలికొదిలేశారు
- కొందరి స్వార్థానికి ఇంతమంది బాధపడాల్సి వస్తోంది
- ఆపరేషన్ బుడమేరుతో విజయవాడను సేఫ్‌గా పెడతా
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

2 లో

వరదకు కారణాలు.. ప్రకాశం బ్యారేజీకి ఎప్పుడూ రానంతగా వచ్చిన నీళ్ల పరిస్థితి.. ఇంత పెద్దఎత్తున ఇన్‌ఫ్లోస్ రావడానికి కారణమైన వాతావరణ మార్పులు.. ఏవిధంగా బుడమేరుకు గండ్లుపడ్డాయి? బుడమేరులో చోటుచేసుకున్న కబ్జాలు? ఆరులక్షలమంది ప్రజలు ఏవిధంగా ఇబ్బందిపడ్డారు? 8వ రోజు నీటిలో ఉండే పరిస్థితి ఎందుకొచ్చింది? ఈ అంశాలన్నింటినీ గవర్నర్‌కు వివరించా. వరదను ఎదుర్కోడానికి అధికార యంత్రాంగం రేయింభవళ్లు పునరావాస కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటున్నారో కూడా వివరించా. గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేశారు.



### మళ్లీ.. భారీ వర్షాలు

ప్రజలను అప్రమత్తం చేయండి: సీఎం 3



### బ్యారేజీ పటిష్టతపై నివేదికివ్వండి

నిపుణులను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు 4

## జగన్‌వి.. పులిహోర కబుర్లు!



- వరద సాయంపై వైసీపీ విష ప్రచారం
- మీడియాతో హోంమంత్రి వంగలపూడి అనిత

7



## బైక్‌పై అచ్చెన్న!

- ముంపు ప్రాంతాల్లో మంత్రి పర్యటన
- ప్రభుత్వ సహాయక చర్యల పరిశీలన

7

## బుడమేరునుంచి శాశ్వత రక్షణ



- సీఎం చంద్రబాబు ఆలోచన అదే..
- రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదన చేస్తాం
- మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి

7



## రెండు రోజుల్లో అంతా శుభ్రం చేస్తాం

- వరద ప్రాంతాల్లో మాజీ ఎంపీ కొనకళ్లతో కలిసి వరద బాధితులకు మంత్రి సవిత పరామర్శ
- ఎస్వీఆర్ స్కూల్లో ఫైరింజన్‌తో శుభ్రం చేసిన మంత్రి

6



## ఆపరేషన్ లోకేష్!

- చకచకా పనులు చక్కబెడుతున్న ఐటీ మంత్రి
- సహాయక చర్యలపై అనుక్షణం పర్యవేక్షణ
- ఫ్లడ్ సిట్యుయేషన్‌పై అధికారులకు డైరెక్షన్
- బుడమేరు గట్లను డ్రోన్‌లతో లైవ్ పర్యవేక్షణ

3 లో

## మీరా.. నీతులు చెప్పేది!

- పాస్‌పోర్టు వస్తే లండన్ చెక్కేసేవాడివి
- జగన్‌రెడ్డిపై విద్యా మంత్రి లోకేష్ విసుర్లు

3

## ఏలేరు వరదపై అప్రమత్తం

- కాకినాడ కలెక్టర్‌కు పవన్ ఆదేశాలు
- నేడు కాకినాడ వెళ్లనున్న డిప్యూటీ సీఎం

6 లో



## వారంపాటు 'ప్రజా వేదిక' రద్దు

3 లో



## బంగాళాఖాతంలో వాయుగుండం.. ఉత్తర కోస్తాలో వర్షాలు

6

చైతన్యరథం

# వరదపై గవర్నర్‌కు నివేదించా

- ప్రభుత్వ సహాయక సంతృప్తి వ్యక్తం చేసిన గవర్నర్
- మళ్లీ వర్షాలపై శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు అప్రమత్తం
- చెరువులు, కాల్వలకు గండ్లు పడకుండా చూడాల్సిన అవసరం
- వాసర్ ల్యాబ్స్ డేటాతో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం
- ఇప్పటికే 1.1లక్ష కుటుంబాలకు నిత్యావసరాలు అందించాం
- టెక్నాలజీతో బాధితులకు అండగా నిలుస్తున్నాం
- శానిటైజేషన్‌ను సైతం ఆడిటింగ్ చేసే పరిస్థితికి వచ్చాం.
- మాపై ప్రజలకున్న విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం
- గత ఐదేళ్లలో అన్ని డ్రెయిన్లనూ గాలికొదిలేశారు
- కొందరి స్వార్థానికి ఇంతమంది బాధపడాల్సి వస్తోంది
- ఆపరేషన్ బుడమేరుతో విజయవాడను సేఫ్‌గా పెడతా
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు




అమరావతి (చైతన్య రథం): ప్రకృతి విపత్తును ఎదుర్కోవడానికి గత ఎనిమిది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వ తీసుకున్న చర్యలపట్ల రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సంతృప్తి వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 8రోజూ పర్యటించిన సీఎం చంద్రబాబు.. పర్యటన అనంతరం ఆదివారం రాత్రి విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడారు. 'ఉదయం గవర్నర్‌ని కలిసి ప్రస్తుత పరిస్థితిని వివరించాను. వరదకు కారణాలు, ప్రకాశం బ్యారేజీకి గతంలో ఎప్పుడూ రానంతగా వచ్చిన నీళ్ల పరిస్థితి, ఎగువన అనేక ప్రాజెక్టులున్నా.. ఇంత పెద్దఎత్తున ఇన్‌ఫ్లోస్ రావడానికి కారణమైన వాతావరణ మార్పులు, క్లౌడ్ బరెస్టు కావడాన్ని వివరించా. ఏవిధంగా బుడమేరుకు గండ్లుపడ్డాయి? బుడమేరులో చోటుచేసుకున్న కబ్జాలు? 2 లక్షల 2 వేలు కుటుంబాలు అంటే ఆరులక్షలమంది ప్రజలు ఏవిధంగా ఇబ్బందిపడ్డారు? 8వ రోజూ నీటిలో ఉండే పరిస్థితి ఎందుకొచ్చింది? ఈ అంశాలన్నింటినీ గవర్నర్‌కు వివరించాను. వరదను ఎదుర్కోవానికి అధికార యంత్రాంగం మొత్తం రేయింభవళ్లు నిమిషం కూడా విశ్రాంతి తీసుకోకుండా పునరావాస కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటున్నారో కూడా వివరించాను. సీనియర్ ఆఫీసర్లు సైతం బురదలో తిరిగి ఉత్తమ సేవలు అందించినట్టు చెప్పడం జరిగింది. వీటిపై గవర్నర్ పాజిటివ్‌గా స్పందించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే సాధారణ పరిస్థితులు చోటుచేసుకుంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ డిప్రెషన్ వచ్చింది. దీనివల్ల ఎక్కువ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో టెలీకాన్ఫరెన్స్ తీసుకొని శ్రీకాకుళం నుంచి గుంటూరు, ప్రకాశం, బాపట్ల వరకు అందరినీ అప్రమత్తం చేశాం. ఎక్కడికక్కడ వర్షపాతంపై వారికి సమాచారమిచ్చాం. ఉత్తరాంధ్రలో ఎక్కువగా వర్షంపడే అవకాశముంది. ఏలేరు రిజర్వాయర్‌కు ఏఎస్ఆర్ జిల్లా నుంచి ఎక్కువ నీళ్లు వచ్చే అవకాశముంది. దానివల్ల పిఠాపురం ప్రాంతంలో ముంపు వచ్చే అవకాశమున్నందున ముందు జాగ్రత్తలు తీసుకోమని చెప్పాం. ఏలేరు సామర్థ్యం 24 టీఎంసీ కాగా ఇప్పటికే మధ్యాహ్నానికి 21 టీఎంసీ ఉన్నాయి. ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో ముంపునకు గురికాకుండా ప్రాజెక్టుకు ఇబ్బంది కాకుండా తగిన చర్యలు తీసుకోమని చెప్పాం' అని చంద్రబాబు వివరించారు.

విజయవాడలో అల్పాహారాన్ని 3,97,866 మందికి ఇచ్చాం. లంచ్ 4,33,400 మందికి ఇచ్చాం. డిన్నర్ కూడా 4,26,280 మందికి ఇచ్చాం. ఇప్పటివరకు ఎనిమిది రోజుల్లో 97,70,000 ప్యాకెట్లు అందించాం. 94 లక్షల నీటి బాటిళ్లను పంపిణీ చేశాం. పాలు అయితే 28 లక్షల లీటర్లు అందించాం. 41 లక్షల బిస్కట్ ప్యాకెట్లు ఇచ్చాం. 3,33,000 క్యాండిళ్లు ఇచ్చాం. లక్షా 97 వేల అగ్గిపెట్టెలు పంపిణీ చేశాం. ఈరోజు 62 మెట్రిక్ టన్నులు కూరగాయలు తెచ్చి పంపిణీ చేశాం. మొత్తంమీద 163 టన్నులమేర కూరగాయలు పంపిణీ చేశాం. మొత్తం 236 మంచినీటి ట్యాంకర్లు పనిచేస్తున్నాయి. 417 ట్రిప్పులు తిరిగాయి. మొత్తంమీద 2,090 ట్రిప్పులతో నీటిని అందించడం జరిగిందని సీఎం చంద్రబాబు వివరించారు.

## 1200 వాహనాల్లో నిత్యావసరాల పంపిణీ

నిత్యావసర సరుకులను 1,200 వాహనాల ద్వారా అందిస్తున్నామని చంద్రబాబు వివరించారు. '2,32,000 కుటుంబాలకుగాను 1,10,000 కుటుంబాలకు అందజేశాం. మిగిలిన కుటుంబాలకు మంగళవారంలోగా పూర్తిచేస్తాం. ఫైర్ ఇంజిన్ల ద్వారా 27 వేల ఇళ్లను శుభ్రపరిచాం. అవసరమైన ప్రతిఒక్కరికీ సేవలను విస్తరిస్తాం. 7,100 మంది శానిటేషన్‌పై పని చేస్తున్నారు. ఎక్కడా ఇసుక,దుమ్ము అనే మాటలేకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. రహదారులను రెండుమూడుసార్లు శుభ్రం చేస్తున్నారు. ఈ చర్యలవల్ల అంటువ్యాధులు రాకుండా చేసే అవకాశం ఉంటుంది. 122 బోట్లు, 37 డ్రోన్లు పనిచేస్తున్నాయి. పారిశుద్యానికి సంబంధించి ఎంతవరకు మెరుగ్గా చేశారనేదాన్ని డ్రోన్లను ఉపయోగించి విశ్లేషించడం జరుగుతోంది. ప్రతి టీమ్‌నూ జవాబుదారీతనం చేస్తున్నాం. డ్రోన్ల సాయంతో ఆహార పొట్లాలను కలుషితం అనే మాట లేకుండా సురక్షితంగా ఇచ్చే పరిస్థితికి వచ్చాం. అదేవిధంగా శానిటైజేషన్‌ను ఆడిటింగ్ చేసే పరిస్థితికి వచ్చాం. ఎక్కడికక్కడ తక్కువ ఖర్చుతో స్ప్రేయింగ్ చేస్తున్నాయి. 15మంది చేసే పని ఒక డ్రోన్ చేయగలుగుతోంది. 870 వాహనాలు ట్రాన్స్‌పోర్టుకు పనిచేస్తున్నాయి. ఉచిత బస్సులు నడుస్తున్నాయి. 8ఆటోలు కూడా పెట్టాం. 13జేసీబీలు, 14క్రేన్లు, లారీలు 171 పనిచేస్తున్నాయి. మరణించిన 29 మంది కుటుంబాలకు పరిహారం అందించాం' అన్నారు.

### అల్లూరి జిల్లాకు ఫ్లాష్ ఫ్లడ్స్ హెచ్చరికలు

అల్లూరి జిల్లాకు ఫ్లాష్ ఫ్లడ్స్ సంభవించొచ్చన్న హెచ్చరికలు ఉన్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖలో కొండచరియలు విరిగిపడ్డాయి.. జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా. కొల్లేరు పరిసర ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించా. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల్లో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. మళ్లీ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రాణనష్టం లేకుండా చూడాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించా.

## టెక్నాలజీని వాడుకుంటూ ముందుకెళ్తున్నాం

బుడమేరు నుంచి సీపేజ్ ద్వారా 500 క్యూసెక్కుల నీళ్లు వస్తున్నాయి. ఈ నీళ్లకు వర్షంద్వారా వచ్చే నీళ్లు కలుస్తున్నాయి. ఈ నీళ్లన్నీ పోవడానికి ఎంత సమయం పడుతుందనే లెక్కలు వేస్తున్నాం. ఇవన్నీ మంచి ఫలితాలిస్తున్నాయి. ఆరు గంటలకు 0.51 టీఎంసీ నీళ్లు ఇంకా ఇక్కడ ఉన్నాయి. ఇప్పుడు రఫ్‌గా 1 మీటరు, అరమీటరు తగ్గింది. ఇకపై వర్షం పడకపోతే రేపు సాయంత్రానికి చాలావరకు నీళ్లు వెళ్లిపోతాయి. మళ్లీ వర్షంపడితే ఆ నీటిని కూడా డ్రెయిన్ చేయాలి. అన్ని డ్రెయిన్లలోని నీటిని పుష్ చేయడానికి మెకానిజంను ఏర్పాటుచేశాం. ప్రొక్లెయిన్లను తీసుకొచ్చి డ్రెయిన్లలో చెత్తాచెదారాన్నీ తీసేస్తున్నాం. 10, 15 వేల క్యూసెక్కుల నీరు కృష్ణాలోకి పోవడానికి బుడమేరు బండ్‌ను పెంచుతున్నాం. కాలువలు పొంగకుండా ఏంచేయాలో చూస్తున్నాం. టెక్నాలజీని పూర్తిగా వాడి.. డేటాను క్షుణ్ణంగా విశ్లేషించి సమస్య రాకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలో అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాం.

ఈ విషయం ప్రజలు అర్థం కావాలి. డ్రోన్లు, ఫోన్లు, సీసీటీవీ కెమెరాలను పెద్దఎత్తున వాడుతున్నాం. వర్షం, వరదల వల్ల నష్టపోయిన వాహనాలకు ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వాహనాలు రిపేర్ చేయడానికి ఆయా ఉత్పత్తుల తయారీ కంపెనీలతో మాట్లాడుతున్నాం. ఇళ్లలో పాడైన వస్తువులను తక్కువ ఖర్చుతో రిపేర్ చేయించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. చాలా వ్యవస్థీకృతంగా పనులు చేయడానికి శ్రీకారంచుట్టాం. రేపటిలోగా దీనిపై స్పష్టత వస్తుంది. ఎవరైతే తమ వస్తువులను రిపేర్ చేయించుకోలేరో అలాంటి వారికి ప్రభుత్వమే చేయిస్తే ఎలాఉంటుందో ఆలోచిస్తున్నాం. కష్టకాలంలో ఉన్న ప్రతిఒక్కరినీ ఆదుకోవాలనేది మా ఉద్దేశం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్రజా విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం

'నష్టాన్ని బేరీజు వేసుకొని ఏవిధంగా ఆర్థిక సహాయం అందించాలో ఎన్యూమరేషన్ చేసి అందిస్తాం. నష్టపోయిన వ్యాపారులకు కూడా ఏవిధంగా సహాయం చేయాలో చూస్తున్నాం. భారత ప్రభుత్వంతో మాట్లాడుతున్నాం. ప్రతిఒక్కరికీ న్యాయం చేసే దిశగా ముందుకెళ్తున్నాం. ప్రజల్లో ఓ విశ్వాసం ఉంది. ఆహార నాణ్యత, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, నీటి సరఫరాపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని డేటాను విశ్లేషించుకుంటున్నాం. మరోవైపు ప్రభుత్వ పనితీరుపైనా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాం. 88 శాతం అధికారులు బ్రహ్మాండంగా పనిచేశారని ప్రశంసించారు. ఇది మంచి పరిణామం. మొత్తంమీద చూస్తే అధికారులకు మంచి రేటింగ్ వచ్చింది' అని చంద్రబాబు అన్నారు.






## గత ఐదేళ్లలో డ్రెయిన్లను గాలికొదిలేశారు

గత ఐదేళ్లలో ఏ ఒక్క డ్రెయిన్‌నూ.. స్టార్మ్ వాటర్ డ్రెయిన్లను సైతం నాశనం చేశారు. ఇళ్లలోంచి వచ్చే వ్యర్థ జలాలు పోయే డ్రెయిన్లన్నీ దారుణంగా ఉన్నాయి. రేపటినుంచి వాటిని శుభ్రం చేయించాల్సి ఉంది. వరద ప్రాంత ప్రజల కష్టాలను చూస్తే బాధేస్తోంది. మళ్లీ విజయవాడలో ఇలాంటి వరదలు పునరావృతం కాకుండా చూస్తాం. బుడమేరు ఆపరేషన్ ప్రారంభమవుతుంది. భవిష్యత్తులో ఏమాత్రం ఇబ్బంది లేకుండా చేస్తాం. ప్రజల భద్రత కంటే ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని.. ప్రజల భద్రతకోసం చేయాల్సిందంతా చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# మళ్లీ.. భారీ వర్షాలు

- ప్రజలను అప్రమత్తం చేయండి
- మొబైల్స్‌కు అలెర్ట్ మెసెజీలివ్వండి
- విస్తృతంగా సమాచారం అందించాలి
- ప్రాణనష్టం లేకుండా జాగ్రత్తవహించాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు
- జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్..

అమరావతి (చైతన్య రథం): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో భారీ, అతిభారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అప్రమత్తం చేశారు. ఆదివారం కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం.. ఆయా జిల్లాల్లో పరిస్థితులు, నమోదైన వర్షపాతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలు, సన్నద్ధతను కలెక్టర్లు చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో నమోదైన వర్షపాతాన్ని అంచనా వేసుకుని ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. ఆదివారం, సోమవారం కూడా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాల ప్రభావం కనిపిస్తోందన్నారు.

ఏలేరు రిజర్వాయర్‌కు ఎక్కువ వరదవచ్చే అవకాశం ఉన్నందున ప్రాజెక్టు స్టోరేజ్ కెపాసిటీని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టుల్లోకి వచ్చే ఇన్లో, ఔట్ ఫ్లో బ్యాలెన్స్ చేసుకుని ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టాలన్నారు. కాలువలు, చెరువులు, డ్రెయిన్లకు గండ్లు పడకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. భారీ, అతిభారీ వర్షాలుండే ప్రాంతంలో తాగునీరు, ఆహారం, మెడికల్ క్యాంపులకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయడంద్వారా ప్రాణనష్టం లేకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. పంటనష్టం అంచనా, బాధితులకు ఆహారం సరఫరా, వరద పరిస్థితులను గమనించేందుకు డ్రోన్లు వినియోగించాలన్నారు. పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించడం సహా.. వరద ప్రభావిత ప్రాంత



ప్రజలకు నచ్చజెప్పి పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.

పరిస్థితి తీవ్రతను బట్టి సహాయం కోసం సెంట్రల్ కంట్రోల్ టీములను సంప్రదించాలన్నారు. ఏజెన్సీలో భారీ వర్షాలు, వాగులు వంకల పరిస్థితిపై అధికారులు నిరంతరం సమాచారం తెప్పించుకోవాలని సూచించారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద వస్తే ఒక జిల్లా నుంచి మరో జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. వరద, భారీ వర్షాలపై ప్రజల ఫోన్లకు అలర్ట్ మెసేజ్‌లు పంపించాలని సూచించారు. వాగులు, వంకలుదాటే సమయంలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ఆంక్షలు విధించాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి ప్రమాదం బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

దాదాపు 2 వేల మందిని ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం అందిస్తున్నామని ఏలూరు జిల్లా కలెక్టర్ వివరించారు. విజయనగరం జిల్లాలో శనివారం, ఆదివారం భారీ వర్షాలున్నాయని, దానికి అనుగుణంగా బ్రిడ్జిలపై రాకపోకలు నియంత్రిస్తున్నామని, ప్రజలకు అవసరమైన సమాచారం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాగావళి, వంశధార నదులకు వరద పెరిగే అవకాశముందన్న అంచనాలకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. బాపట్ల జిల్లాలో పునరావాస కేంద్రాల్లో పెరుగుతున్న బాధితుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. వరద బాధితులను ఆదుకునేందుకు జిల్లాస్థాయిలో తీసుకునే చర్యలకు అప్పటికప్పుడే నిధులు విడుదల చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

# ఆపరేషన్ లోకేష్!

- చకచకా పనులు చక్కబెడుతున్న ఐటీ మంత్రి
- సహాయక చర్యలపై అనుక్షణం పర్యవేక్షణ
- ఫ్లడ్ సిట్యుయేషన్‌పై అధికారులకు డైరెక్షన్
- బుడమేరు గట్లను డ్రోన్‌లతో లైవ్ పర్యవేక్షణ

అమరావతి (చైతన్య రథం): భారీ వరదల్లో చిక్కుకున్న విజయవాడ పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ముందుండి నడిపిస్తున్నారు ఐటీ మంత్రి నారా లోకేష్. సీఎం సీబీఎన్ టీంలో మంత్రి లోకేష్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సాగుతున్న సహాయ చర్యలను అనుక్షణం పర్యవేక్షిస్తూ.. చకచకా పనులు చక్కబెట్టడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆదివారం సైతం వరద సహాయ చర్యలపై మంత్రి నారాయణ, కలెక్టర్ సృజనతో సమీక్ష నిర్వహించడంతో మొదలుపెట్టిన మిషన్‌ను.. అవిశ్రాంతంగా నడిపించారు. కోతకు గురైన బుడమేరు గట్లను చక్కదిద్ది.. మూడు గండ్లను పూడ్చడంలో మంత్రి నిమ్మల రామానాయుడితో కలిసి కీలక బాధ్యతలు నిర్వర్తించిన లోకేష్.. బుడమేరు గట్ల పటిష్టతపై డ్రోన్ లైవ్ ద్వారా సమీక్షిస్తూ.. ఇరిగేషన్ అధికారులకు కీలక సూచనలు చేశారు. మరోపక్క.. ఎగువ నుంచి వరదనీరు చేరుతుండటంతో అధికారుల అప్రమత్తం చేస్తూనే.. వరద ముంపు ప్రాంతాల ప్రజలకు ఆహారం, తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందేలా టీంలకు ఆదేశాలిస్తూ ముందుకు నడిపించారు. ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిస్తూ.. పరిస్థితిని సమీక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు అప్పగించిన బాధ్యతల నిర్వహణలో లోకేష్ కీలకంగా వ్యవహరించారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రస్తుత వరద ప్రవాహం 4,06,198 క్యూసెక్కులు ఉందని తెలుసుకున్న లోకేష్.. ఎగువ ప్రాంతాల్లో మళ్లీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలిచ్చారు. బుడమేరుగట్ల పటిష్టతపై డ్రోన్ లైవ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్న మంత్రి లోకేష్, భారీవర్షం కురుస్తున్నా క్షేత్రస్థాయిలో ఉండి పనులను కొనసాగిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడికి సహకరించారు.

### లోకేష్ వద్దకు దాతలు

ఇదిలావుంటే, ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం మంత్రి లోకేష్‌ను కలిసిన దాతలు.. తమ శక్తికొలదీ విరాళాలు అందించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గుత్తా బాలాజీ రూ.15 లక్షలు, విజయవాడకు చెందిన పారిశ్రామికవేత్త మైనేని శ్రీనివాస్ రూ.10 లక్షలు, నిమ్మకూరుకు చెందిన వజ్ర ట్రాన్స్‌పవర్ అధినేత డాక్టర్ యోనిత్య, అశ్వంత్ రూ.5 లక్షలు విరాళాలు అందచేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు పెద్దమనసులతో ముందుకు వచ్చిన దాతలకు మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మీరా.. నీతులు చెప్పేది!

- పాస్‌పోర్టు వస్తే లండన్ చెక్కేసేవాడివి
- బెంగళూరునుంచి నీచరాజకీయాలు చేస్తారా
- జగన్‌రెడ్డిపై విద్యా మంత్రి లోకేష్ విసుర్లు



అమరావతి (చైతన్య రథం): వైకాపా అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పక్క ప్రజలు వరదల్లో ఇబ్బందులు పడుతుంటే జగన్ మాత్రం బెంగళూరు ప్యాలెస్‌లో రిలాక్స్ అవుతూ, బురద రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్న సీఎం చంద్రబాబును, ప్రజా సంక్షేమంపట్ల ఏమాత్రం బాధ్యతలేని పులివెందుల ఎమ్మెల్యే జగన్ విమర్శలు గుప్పించడం విడ్డూరంగా ఉందని లోకేష్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

'ప్రతిపక్ష హోదా డిమాండ్ చేస్తున్న మీకు ఆ హుందాతనం ఉందా జగన్? బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారి అర్థంపర్థం లేని ఆరోపణలు గుప్పిస్తున్నారు.పాస్‌పోర్టు సమస్య లేకపోతే ఎప్పుడో లండన్ ఎగిరిపోవాల్సిన మీరు.. బెంగళూరు ప్యాలెస్‌లో రిలాక్స్ అవుతూ నిస్సిగ్గు రాజకీయాలు చేస్తున్నారు. ప్రజల కష్టాలపట్ల కనీస బాధ్యత లేని మీరు..74ఏళ్ల వయసులో క్షణం తీరిక లేకుండా వరద బాధితులకు సాయమందిస్తున్న చంద్రబాబుపై విమర్శలు చేయడానికి మనసెలా వచ్చింది? విపత్తులు వచ్చి ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ అందజేసిన చరిత్ర మీకు లేదు. పైగా మీరు ప్రకటించే సెల్ఫ్ చెక్ కథ అందరికీ తెలిసిందే.

నాడు చంద్రబాబు బుడమేరు ఆధునీకరణకు రూ.464 కోట్లు కేటాయించి పనులు ప్రారంభిస్తే మీ రివర్స్ పాలనలో పనులు నిలిపి విపత్తుకు ప్రధాన కారణమయ్యారు. బుడమేరు పొంగడానికి ప్రధాన కారణం జగన్. ఇది జగన్ మేడ్ డిజాస్టర్. బుడమేరు ఆధునీకరణ, మరమ్మతుల పనులు ఆపేశారు. సుమారుగా రూ.500కోట్లు విలువైన 600 ఎకరాలు వైకాపా నాయకులు కబ్జా చేశారు. 2022లోనే గండిపడినా పట్టించుకోలేదు. ఐదేళ్లలో సరైన నిర్వహణలేదు. విజయవాడ నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ పనులు ఆపేశారు. మీ పాలనా వైఫల్యాలే నేడు ప్రజల కష్టాలు. అన్ని సమస్యలను అధిగమిస్తాం. చివరి వరద బాధితుడికి సాయమందించే వరకూ విశ్రమించం"అని నారా లోకేష్ స్పష్టం చేశారు.

## చురుగ్గా కౌంటర్ వెయిట్‌లోకి మెటల్, కాంక్రీట్ పనులు

విజయవాడ (చైతన్య రథం): ప్రకాశం బ్యారేజీ వద్ద మరమ్మతు పనుల్లో భాగంగా కౌంటర్ వెయిట్లను ఇంజినీర్లు ఏర్పాటు చేశారు. 67, 69 గేట్ల వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్ వెయిట్లలో మెటల్, కాంక్రీటును నింపుతున్న పనులు చురుగ్గా సాగుతున్నాయి.

ప్రకాశం బ్యారేజీ వద్ద 3 గేట్లను మూసేసి పనులను అధికారులు చేపట్టడం తెలిసిందే. ఇటీవల ప్రకాశం బ్యారేజీకి చేరిన వరదఉధృతికి పడవలు (బోట్లు) వచ్చి గేట్లకు అడ్డుతగిలాయి. దానిలో ఒకటి కౌంటర్ వెయిటును ఢీకొనడంతో విరిగిపోయింది. 67, 68, 69 గేట్లకు రెండు బోట్లు అడ్డుపడటంతో.. ఆ గేట్ల నుంచి దిగువకు నీటి ప్రవాహం సక్రమంగా జరగలేదు. మరోవైపు బోట్లు అడ్డుపడటంపై ఏదైనా కుట్ర ఉందేమోననే అనుమానంతో కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు విజయవాడలో వరద తగ్గుముఖం పట్టింది. సింగ్‌నగర్, పాయకాపురం, కండ్రిక ప్రాంతాల్లో అనేక కాలనీల్లో వరద పూర్తిస్థాయిలో తగ్గింది. మరి కొన్ని కాలనీల్లో పాదాలు తడిసేంత వరద నీరు ఉంది. పూర్తి స్థాయిలో వరద తగ్గడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. సహాయక చర్యలను ప్రభుత్వం వేగవంతం చేసింది.

## వారంపాటు 'ప్రజా వేదిక' రద్దు

అమరావతి (చైతన్య రథం): అకాల వర్షాలు, వరదలు కారణంగా అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు సహాయక చర్యల్లో నిమగ్నమైన కారణంగా వారంపాటు 'ప్రజావేదిక' కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు ప్రకటించారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ.. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరగాల్సిన "ప్రజా వేదిక"ను సెప్టెంబరు 9 నుంచి సెప్టెంబరు 15 వరకు వారంపాటు రద్దుచేస్తూ పార్టీ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఆ రోజుల్లో ఎటువంటి గ్రీవెన్స్ ఉండదని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు గమనించి సహకరించాలని అశోక్‌బాబు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## విచారకరం

అమరావతి (చైతన్యరథం): వర్శిటీలో పాముకాటుకు గురై మయన్మార్ విద్యార్థి మరణించడం పట్ల విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో ఎంఏ బుద్ధిస్ట్ స్టడీస్ చదువుతున్న మయన్మార్ విద్యార్థి కొండన్న పాముకాటుకు గురై మృతి చెందటం బాధించింది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా యూనివర్శిటీ అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా' అన్నారు. కొండన్న కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# బ్యారేజీ పటిష్టతపై నివేదికివ్వండి

- నిపుణులను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కౌంటర్ వెయిట్ల పనులపై ఆరా
- గేట్లవద్ద అడ్డుపడిన బోట్లను పరిశీలించిన వైనం
- 8వ రోజూ ముంపుప్రాంతాల్లో పర్యటన
- జక్కంపూడి కాలనీలో బాధితులతో మాట్లాడిన చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 8వ రోజూ వరద ముంపు ప్రాంతాల్లో విస్తృత పర్యటన నిర్వహించారు. ఆదివారం ఉదయం ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించిన సీఎం, గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కౌంటర్ వెయిట్ల వద్ద జరుగుతున్న పనులపై ఆరా తీశారు. గేట్ల వద్ద అడ్డుపడిన బోట్లను పరిశీలించారు. కృష్ణానది ప్రవాహం గురించి ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఎగువనుంచి భారీగా ప్రవాహం వస్తుందని ఇంజినీర్లు సీఎంకు వివరించారు. కౌంటర్ వెయిట్ల నిర్మాణంలో కృషి చేసిన వారిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ప్రకాశం బ్యారేజీ పటిష్టతకు నివేదిక ఇవ్వాలని సీఎం కోరినట్టు ఈ సందర్భంగా కన్నయ్యనాయుడు తెలిపారు. డ్యాముకు, గేట్లకు ప్రమాదం జరగకుండా.. ప్రవాహానికి అడ్డుగా వున్న నాలుగు బోట్లు తీయాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదించామన్నారు. ఇదిలా వుంటే, 8వ రోజూ ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు విస్తృతంగా పర్యటించారు. జక్కంపూడి కాలనీలో ఇళ్లవద్దకు వెళ్లి బాధితులను పరామర్శించి, ప్రస్తుత పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయం నుంచి బయలుదేరిన సీఎం ముందుగా ప్రకాశం బ్యారేజ్ వద్దకు వెళ్లారు. అక్కడ జరుగుతున్న కౌంటర్ వెయిట్ పనులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో సమీక్షించిన అనంతరం కుమ్మరిపాలెం జంక్షన్, సితార సర్కిల్, చిట్టినగర్, మిల్క్ ప్రాజెక్టు మీదుగా జక్కంపూడి వెళ్లారు. ఆయా ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను చంద్రబాబు పరిశీలించారు. కుమ్మరిపాలెం సెంటర్‌లో ఫైర్ ఇంజన్ల ద్వారా రోడ్లు క్లీన్ చేయడాన్ని పరిశీలించారు. అక్కడినుంచి జక్కంపూడి కాలనీకి వెళ్లారు. జక్కంపూడి కాలనీ లోపలికి కారులో వెళ్లే అవకాశం లేకపోవడంతో ప్రొక్లెయినర్ ఎక్కి కాలనీలో పర్యటించారు. ఈ ప్రాంతంలో ఇప్పటికీ మోకాలు లోతు నీళ్లున్నాయి. ప్రొక్లెయినర్ మీదనే ఇళ్లవద్దకు వెళ్లిన సీఎం బాధిత ప్రజలతో మాట్లాడారు. వారి బాధలు విని ధైర్యం చెప్పారు. ఆహారం అందుతున్న విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మహిళలు తమ సమస్యలు చెప్పుకున్నారు. తాము సర్వం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లతో మాట్లాడివారి సమస్యలు తెలుసుకున్నారు. బీమా క్లెయిమ్స్ త్వరగా పూర్తయ్యేలా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చిట్టినగర్ సెంటర్, పైపుల రోడ్డు, బీఆర్టీఎస్ రోడ్డుమీదుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం అధికారులతో రివ్యూ చేసి... తన దృష్టికి వచ్చిన సమస్యలపై అధికారులతో చర్చించారు.

## జగన్ బురద రాజకీయాలు మానుకోవాలి: దోలా

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదివారం విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతం జక్కంపూడిలో పర్యటించారు. సీఎంతో పాటు జేసీబీపై వెళ్లి వరద ముంపు బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పర్యటన అనంతరం మంత్రి డోలా మీడియాతో మాట్లాడుతూ వరద బాధితులకు బియ్యంతోపాటు నిత్యవసర సరుకులు అందిస్తున్నామన్నారు. వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, బెంగుళూరు ప్యాలెస్‌లో కూర్చుని వరదలపై జగన్ చేస్తున్న బురద రాజకీయం వెగటు పుట్టిస్తోందని వ్యాఖ్యానించారు. వైసీపీ తీరుమారకపోతే జగన్, ఆయన పార్టీ కూడా బుడమేరు బురదలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు. ఎనిమిది రోజులుగా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు అండగా నిలబడ్డారని, ప్రభుత్వ సహాయ చర్యలతో ప్రజలు స్వాంతన పొందుతున్న విషయం వైసీపీ కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రజలు ప్రభుత్వ చర్యలను మెచ్చుకోవడాన్ని చూడలేని జగన్... విషపు ఆలోచనలతో వికృత ప్రచారం చేస్తున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉంది. లేనిది ప్రతిపక్షమేనని జనం గుర్తించిన విషయాలన్నీ జగన్ గుర్తించాలన్నారు. పార్టీ ఉనికి కోసం ట్విట్టర్‌లో రెట్టలు వేయడం మాని... పార్టీ నుంచి విరాళంగా ప్రకటించిన రూ.కోటి సాయం ఏమైందో జగన్ సమాధానం చెప్పాలన్నారు. వివరాలు ప్రకటించలేకుంటే.. అది కూడా ఫేక్ అని ఒప్పుకుని క్షమాపణ చెప్పాలని మంత్రి వ్యాఖ్యానించారు. చేతనైతే ప్రజలకు సాయం చేయాలి తప్ప ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు సరి కాదని జగన్‌కు మంత్రి డోలా హితవు పలికారు.









# వెల్లువెత్తుతున్న విరాళాలు


## సీఎం సహాయనిధి దాతలకు చంద్రబాబు అభినందనలు

అమరావతి (చైతన్య రథం): వరద బాధితులను ఆదుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలనుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. పారిశ్రామికవేత్తలు, డాక్టర్లు, చలనచిత్ర ప్రముఖులు, విద్యారంగ ప్రముఖులు, ప్రవాస భారతీయులు పెద్దఎత్తున ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళాలు అందిస్తున్నారు. ఆపన్న హస్తం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకొస్తున్న దాతలకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును కలిసి ఆదివారం పెద్దఎత్తన విరాళాలు అందించారు.

వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ తమకు తోచిన విధంగా సాయం అందిస్తున్న దాతలకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం సీఎంను కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించిన వారిలో... ఏపీ పోలీస్ అధికారుల సంఘం రూ.11 కోట్ల 12 లక్షల 50 వేలు, దీపక్ నెక్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఏపీ సుబ్రహ్మణ్యం రూ.కోటి, వాటర్ సప్లై కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రూ.50 లక్షలు, వై.రాజారావు రూ.10 లక్షలు, కె.సాంబశివరావు రూ.5 లక్షలు, సీహెచ్. పూర్ణబ్రహ్మయ్య రూ.5 లక్షలు, డాక్టర్ శరత్‌బాబు రూ.5 లక్షలు, సి.టీ.చౌదరి రూ.2.55 లక్షలు, కోవిల్ ఫ్లాట్స్ ఓనర్స్ రెసిడెంట్ అసోసియేషన్ రూ.2 లక్షల 21 వేల 116, వెలగపూడి సత్యనారాయణ రూ.2 లక్షల 116లు అందించారు. అలాగే, ఎమ్.శ్రీనివాసరావు రూ.2 లక్షలు, పువ్వాడ రామకృష్ణ రూ.2 లక్షలు, సీహెచ్ శివరామకృష్ణ రూ.లక్షా 32 వేలు, బి.నవీన్‌బాబు రూ.లక్షా 116లు, జాస్తి శైలజారాణి, జె.శాంభవి, జె.శశాంక్‌చౌదరి, ఎస్ సాంబశివరావు, ధూలిపాళ్ల రామకృష్ణ, డాక్టర్ యు గంగాధర్‌రెడ్డి, చెరుకూరి వెంకటరావు, జె.సత్యనారాయణమూర్తి, ఏపీ ప్రదేశిక్ మార్వాడి సమ్మేళంలు ఒక్కొక్కరు లక్ష చొప్పున విరాళమిచ్చారు. అలాగే, ఎన్.నాగేశ్వరరావు రూ.70 వేలు, రాణి శారదా రూ.50 వేలు, పమిడి భానుచందర్ రూ.50 వేలు, నూతక్కి వాణి రూ.50 వేలు, గుత్తికొండ వెంకటేశ్వరరావు రూ.50 వేలు, కె.భవానీ రూ.35వేలు, దేవినేని సుధారాణి రూ.30 వేలు, వి.రామకృష్ణ రూ.25 వేలు, ఎమ్.అరుణ కుమారి రూ.25 వేలు, యలమంచిలి నళినికుమారి రూ.25 వేలు, మోహిత్ చక్రి తరుష్ రూ.20 వేలు, గద్దె ఝాన్సీరాణి రూ.10 వేలు విరాళం సీఎం చంద్రబాబుకు అందించారు.






















# రెండు రోజుల్లో అంతా శుభ్రం చేస్తాం

- వరద ప్రాంతాల్లో మాజీ ఎంపీ కొనకళ్లతో కలిసి వరద బాధితులకు మంత్రి సవిత పరామర్శ
- ఎస్వీఆర్ స్కూల్లో ఫైరింజన్‌తో శుభ్రం చేసిన మంత్రి

అమరావతి (చైతన్యరథం): రెండు రోజుల్లో ఇళ్లు, వీధులు, షాపులు... అన్నీ శుభ్రం చేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. ఆదివారం విజయవాడ నగరంలో 54, 56 డివిజన్లలో మాజీ ఎంపీ కొనకళ్ల సత్యనారాయణతో కలిసి పర్యటించారు. ముందుగా ఆమె 54వ డివిజన్ పాత రాజరాజేశ్వరిపేటలో ఇంటింటికీ వెళ్లి వరద బాధితులను పరామర్శించారు. ఆర్ఆర్ పేట మెయిన్ రోడ్డు, రెడ్డికొట్టు స్ట్రీట్, కొత్త మసీద్ రోడ్డు, పాత మసీదు రోడ్డు, సాయిబాబా గుడి వీధి, బీరువాల కంపెనీ రోడ్డు, అమరావతి నగర్ ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన ఆహార పొట్లాలు, పాలు, నీరు పంపిణీ చేశారు. ఆర్.ఆర్ పేట రెండో లైన్‌లో ట్యాంకర్ ద్వారా తాగునీటిని మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న ఆహార పానీయాలు అందుతున్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది బాధితుల ఇళ్లల్లోకి వెళ్లి మంత్రి సవిత పరిశీలించారు. బాధితులే



స్వయంగా ఇళ్లు శుభ్రంగా చేసుకోవడాన్ని గమనించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ... బాధితులెవరూ ఆందోళ చెందాల్సిన అవసరంలేదని, ప్రభుత్వమే ఇళ్లు, వీధులు కూడా శుభ్రం చేస్తుందని తెలిపారు. రెండ్రోజుల్లో వీధుల్లో చెత్త చెదారం తొలగించడంతో పాటు ఫైరింజన్ల సాయంతో రోడ్లను శుభ్రం చేయనున్నామని తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అనంతరం మార్క్ ఫెడ్ ఎండీ మనజీర్ జిలానీ సమూన్, ఆ డివిజన్ స్పెషలాఫీసర్ రామసుందర్ రెడ్డితో మాట్లాడారు. వరద బాధితులకు అందుతున్న సాయంపై అడిగి తెలుసుకున్నారు. ఒకవైపు ఆహార పదార్థాలు అందిస్తూనే మరోవైపు పారిశుధ్యం పనులు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. పాత అర్ఆర్ పేటలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంత్రి సవిత పరిశీలించారు. ఏయే మందులు పంపిణీ చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా, మెరుగైన వైద్య సేవలు అందించాలని అక్కడి వైద్య సిబ్బందిని ఆదేశించారు.

### చంద్రబాబుపై ప్రశంసల వెల్లువ

రేయింబవళ్లు కష్టపడుతూ, తమకోసం సీఎం చంద్రబాబు పడుతున్న కష్టాన్ని చూసి పాత ఆర్.ఆర్ పేట వాసులు తమ దు:ఖాన్ని సైతం పక్కనపెట్టి, ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇంటింటికీ వచ్చి... అన్నీ అందుతున్నాయా...? అని ఆరా తీస్తున్న మంత్రి సవితతో వరద బాధితులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. తమ కోసం 70 ఏళ్ల వయస్సులోనూ సీఎం చంద్రబాబు పడుతున్న కష్టాన్ని వారు కొనియారు. తమ కష్టం కన్నా చంద్రబాబు పడుతున్న కష్టమే ఎక్కువన్నారు. ఆహారం, పాలు, నీరు...అన్నీ సమయానికి అందిస్తున్నారన్నారు. కొంతమంది ముస్లిం సోదరులు మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. తక్కువ సమయంలో భారీ విపత్తు నుంచి రక్షించిన చంద్రబాబుకు వారు కృతజ్ఞతలు. ఇదే మాట ప్రతి ఇంటా... ప్రతి వారి నోటా, ప్రతి వీధిలోనూ వినిపించడంపై మంత్రి సవిత సహా సాయానికి వెళ్లిన అందరూ సంతృప్తి వ్యక్తం చేశారు.

### స్కూల్‌ను శుభ్రం చేసిన మంత్రి

54వ డివిజన్ వించిపేట, నిజాంపేట సెంటర్, పంజా సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్‌లో మాజీ ఎంపీ కొనకళ్ల సత్యనారాయణతో కలిసి మంత్రి సవిత పర్యటించారు. ముందుగా విద్యాంజలి స్కూల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఎస్వీఆర్ మెమోరియల్ స్కూల్ ను సందర్శించారు. ఫైరింజన్ సాయంతో మట్టితో నిండిన స్కూల్ ను మంత్రి సవిత శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ యాజమాన్యం మంత్రికి ధన్యవాదాలు తెలిపింది. తాము సొంతంగా అయితే స్కూల్ ను ఇప్పట్లో శుభ్రం చేయడం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వం సాయం వల్లే తక్కువ సమయంలో పాఠశాలను శుభ్రం చేసుకోగలిగామన్నారు. అనంతరం మాజీ ఎంపీ కొనకళ్ల సత్యనారాయణతో కలిసి పలు షాపుల యజమానులు, తోపుడు బండ్ల వ్యాపారులను మంత్రి కలిశారు. ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలతో వరద ముంపు నుంచి త్వరగా బయటపడ్డామని, వ్యాపారాలు కూడా చేసుకుంటున్నామని వ్యాపారులు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫతుల్లా అహ్మద్ , ఎంఎస్.బేగ్, అజీర్, షేక్ ఆషా తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు వరదపై అప్రమత్తం

- కాకినాడ కలెక్టర్‌కు పవన్ ఆదేశాలు
- నేడు కాకినాడ వెళ్లనున్న డిప్యూటీ సీఎం



అమరావతి (చైతన్యరథం): భారీ వర్షాల కారణంగా ఏలేరు రిజర్వాయర్‌కి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో.. ముందస్తు జాగ్రత్తలపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆదివారం ఉదయంనుంచి పలు దఫాలు అధికారులతో ఫోన్‌లో సమీక్షించారు. 24 టీఎంసీ సామర్థ్యం కలిగిన ఏలేరు రిజర్వాయర్‌కి ఇప్పటికే 21 టీఎంసీ చేరిన క్రమంలో ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీవర్షాలున్న క్రమంలో ఉప్పాడ ప్రాంతంలోని ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్ పరిస్థితిని వివరిస్తూ ఏలేరు రిజర్వాయర్‌కి ఇన్‌ఫ్లో ఉదయం 4వేలు క్యూసెక్కులుంటే సాయంత్రానికి 8వేలు క్యూసెక్కులు ఉందన్నారు. రాత్రికి 10 వేల క్యూసెక్కులకు చేరుతుందని అంచనా వేశామని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో జగనన్నకాలనీ, సూరంపేట కాలనీ, కోలంక, మాదాపురం, నవఖండ్రవాడ ప్రాంతాలపై వరద ముంపు ప్రభావం ఉంటుందని, యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోమవారం కాకినాడ చేరుకుంటారు. కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షిస్తారు. ఏలేరు వరద ముప్పు పొంచి వున్నక్రమంలో నియోజకవర్గంలో ఉండి పరిస్థితులను పరిశీలించనున్నారు.

## గోపాలపట్నంలో విరిగిపడిన కొండచరియలు



గోపాలపట్నం (చైతన్యరథం): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా విశాఖ నగరంలోని గోపాలపట్నంలో కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రామకృష్ణనగర్ కాళీమాత గుడి దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. పలు ఇళ్లకు ముప్పు పొంచివున్న నేపథ్యంలో ఎమ్మెల్యే గణపతిబాబు ఆదేశాల మేరకు అధికారులు స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మిగతా ఇళ్లకూ ప్రమాదం పొంచి ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ అధికారులు హెచ్చరించారు. గోపాల పట్నంలో చాలా ఇళ్లు కొండ వాలు ప్రాంతంలోనే ఉంటాయి. కొండ దిగువన కూడా పెద్ద సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయి. దీంతో ఆ ప్రాంత వాసులు భయ భ్రాంతులకు గురవుతున్నారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం.. ఉత్తర కోస్తాలో వర్షాలు



విశాఖపట్నం (చైతన్య రథం): ఒడిశా-బంగాల్ తీరాన్ని ఆనుకుని బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి క్రమంగా వాయవ్యదిశగా కదులుతోంది. రాబోయే 24 గంటల్లో ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరంలో తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. దీని ప్రభావంతో ఆది, సోమవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశ ముంది. ఉత్తర కోస్తా జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో పలుచోట్ల చెరువుల్లోకి భారీగా వరదనీరు చేరుతోంది. ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో ఒకటి రెండుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముంది. తీరం వెంట బలమైన ఈదురు గాలులు వీస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి కేవీఎస్ శ్రీనివాస్ హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశముంది. ఏలూరు, అల్లూరి, ఉభయ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు.. మరికొన్ని జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

### ఉమ్మడి విజయనగరం జిల్లా వ్యాప్తంగా వర్షాలు

ఉమ్మడి విజయనగరం జిల్లావ్యాప్తంగా శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. జిల్లాలో శనివారం రాత్రి 7 నుంచి ఆదివారం ఉదయం 9 గంటల వరకు 46.8. మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గుర్లలో 10 సెంటీమీటర్లు, నెల్లిమర్లలో 9, విజయనగరంలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బొబ్బిలి మండలం కొత్త పెంట వద్ద పంట ఛానెల్‌కు గండి పడింది. బొబ్బిలి వద్ద పారధి వంతెన వద్ద కాజ్ వే దెబ్బతింది. రేగిడి మండలంలో సాయన్న గడ్డ, ఆకులవగడ్డ పొంగిపొర్లుతున్నాయి. మడ్డువలస జలాశయానికి భారీ వరదనీరు వచ్చి చేరుతోంది. తాటిపూడి జలాశయం నీటిమట్టం 297అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 294.2 అడుగులుగా నమో దైంది. శనివారం ఉదయం నుంచి ఆది వారం ఉదయం వరకు అత్యధికంగా అన కాపల్లి జిల్లా ఎస్.రాయవరంలో 10సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

### విద్యుత్ అధికారులను అప్రమత్తం

వాయుగుండం ప్రభావంతో కోస్తా జిల్లా ల్లో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు కురు స్తాయని ఐఎండీ వెల్లడించింది. ఈ నేప థ్యంలో ఎటువంటి పరిస్థితులనైనా ఎదు ర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ సంస్థ పరిధిలోని 11 జిల్లాల అధికారులను అప్ర మత్తం చేసారు. వినియోగదారులకు విద్యు త్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా సేవలందించేందుకు. అవసర మైన యంత్రాంగాన్ని, పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912కు తెలియచేసి పరిష్కారం పొందవచ్చని సూచించారు.

### విశాఖలో సైక్లోన్ కంట్రోల్ రూం

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఏపీవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో సోమవారం విద్యా సంస్థలకు సెలవు ప్రకటించినట్టు ఆయా జిల్లాల కలెక్టర్లు తెలిపారు. విశాఖ కలెక్టరేట్‌లో సైక్లోన్ కంట్రోల్ రూము ఏర్పాటు చేశారు. జిల్లాలోని వివిధ పోలీసు, తహసీల్దార్ కార్యాలయాల్లోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఎలాంటి సహకారం కావాలన్నా సంప్రదించాలని అధికారులు తెలిపారు. విశాఖ కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 0891-2590102, 0891-2590100, విశాఖ పోలీసు కంట్రోల్ రూమ్ నెంబరు 0891-2565454కు సమాచారం ఇవ్వవచ్చన్నారు.

# బైక్‌పై అచ్చెన్న!

**ముంపు ప్రాంతాల్లో మంత్రి పర్యటన - ప్రభుత్వ సహాయక చర్యల పరిశీలన**



విజయవాడ (చైతన్య రథం): వరదల నేపథ్యంలో విజయవాడలోని చిట్టినగర్, బుడమేరు ముంపు ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. ద్విచక్ర వాహనంపై వీధివీధి తిరుగుతూ వరద బాధితులను పరామర్శించి, ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో సాగుతోన్న నిత్యావసర సరుకుల పంపిణీని పరిశీలించారు. వస్తువులు, మందుల కిట్లు అందాయో.. లేదో? వాకబు చేశారు. వీధుల్లో సాగుతోన్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి.. సిబ్బందికి తగు సూచనలు చేశారు. మరోవైపు విజయవాడలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వీధుల్లో వరద తగ్గుతుండటంతో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. వీధుల్లో పేరుకుపోయిన బురదను అగ్నిమాపక సిబ్బంది తొలగిస్తోంది. పారిశుద్ధ్య సిబ్బంది వీధులను శుభ్రం చేసి.. బ్లీచింగ్ చల్లుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో రహదారులపై ఇంకా నీరు నిలిచిపోయి ఉంది. వరద తగ్గిన ప్రాంతాల్లో అధికారులు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నారు.

# బుడమేరునుంచి శాశ్వత రక్షణ

- సీఎం చంద్రబాబు ఆలోచన అదే..
- రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదన చేస్తాం
- మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి



విజయవాడ (చైతన్య రథం): ఇందిరానాయక్‌నగర్ వరద ముంపు ప్రాంతాలను ఆదివారం మున్సిపల్ మంత్రి పి నారాయణ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిపి పరిశీలించారు. ఆహార పంపిణీ, తాగునీటి సరఫరాపై బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నగరంలోని సింగ్‌నగర్ చుట్టుపక్కల వరద క్రమంగా తగ్గుతోందన్నారు. బుడమేరు వరదకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు మంత్రి నారాయణ వెల్లడించారు. భవిష్యత్‌లో ఇబ్బంది రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని తెలిపారు. బుడమేరుకు రిటైనింగ్ వాల్ నిర్మించే ప్రతిపాదన సైతం చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. కాల్వల ఆక్రమణల వల్ల వరద తీవ్రత పెరింగిందని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. కొన్నిచోట్ల ఆహారం అందడం లేదన్న కథనాలు వినిపిస్తున్న నేపథ్యంలో, బాధితులు ఇబ్బందులు పడకుండా ఐదు రెట్లు ఎక్కువ ఆహారం పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు.ఆ ఆహారం దొరకదేమోనన్న కంగారులో కొందరు బాధితులు ఎక్కువ ఆహారం తీసుకెళ్తున్న ఉదంతాలు తాను స్వయంగా పరిశీలించానని, అలాంటి భయాలు ఏమీ పెట్టుకోవాల్సిన పనిలేదని నారాయణ ధైర్యం చెప్పారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు చివరి మైలు వరకూ ఆహార పంపిణీని మూడుపూట్లా అందిస్తున్నామన్నారు. వరద సంభవించిన సమయంలో 12 లక్షల ఆహారం ప్యాకెట్‌లు అందించామని, ఇప్పుడు చాలామంది ఆహారం అవసరం లేదని చెప్తోన్న నేపథ్యంలో.. బాధితుల నుంచి అందుతున్న సమాచారం మేరకు నాలుగు లక్షల ప్యాకెట్‌లు పంపిణీ చేస్తున్నట్టు నారాయణ చెప్పారు. ఎగువ ప్రాంతాల్లో మళ్లీ వర్షాలు కురుస్తున్నప్పటికీ ఆందోళన పడాల్సిన పనిలేదని, ముఖ్యమంత్రి యుద్ధప్రాతిపదికన తీసుకున్న చర్యలతో బుడమేరు గండ్లు పూడ్చినందున.. మళ్లీ వరద వచ్చే అవకాశం లేదని నారాయణ ధైర్యం చెప్పారు. గండ్లు పూడ్చినప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కట్ట ఎత్తు ఇంకా పెంచాలని నిర్ణయించి పనులు చేపట్టారన్నారు. బుడమేరు నుంచి ప్రజలకు శాశ్వత రక్షణ కల్పించాలన్నదే ముఖ్యమంత్రి ఆలోచనగా మంత్రి నారాయణ పేర్కొన్నారు. అందువల్ల, ప్రజలు వరద గురించి ఎలాంటి ఆందోళన చెందవద్దని.. నీరు తగ్గగానే పారిశుధ్య పనులు వేగవంతం చేస్తామన్నారు. వర్షంలో కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వేగంగా జరుగుతున్నాయని, ఆదివారం ఉదయానికి అడుగున్నరమేర నీటిమట్టాలు తగ్గాయని, సోమవారం ఉదయానికి పూర్తిగా వరద నీరు తగ్గిపోతుందని అంచనా వేస్తున్నామన్నారు. ఫైరింజన్లతో బురదను తొలగించి, శానిటేషన్, క్లోరినేషన్ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# జగన్‌వి పులిహోర కబుర్లు!

- వరద సాయంపై వైసీపీ విష ప్రచారం
- పేటీఎం బ్యాచ్‌లు అదేపనిలో ఉన్నాయి..
- పులిహోర పొట్లంకూడా ఇవ్వని జగన్
- ప్రభుత్వ చర్యలపై విమర్శలు సిగ్గుచేటు
- సీఎం చంద్రబాబు 'ఫ్లడ్ ఆపరేషన్స్' అమోఘం
- ఇది.. బాధిత ప్రజలంటున్న మాటే
- ముమ్మరంగా ఆహారం, తాగునీటి పంపిణీ
- మరోపక్క విస్తృతంగా పారిశుద్ధ్య పనులు
- గణపతి మండపాలపైనా వైసీపీ విషప్రచారం
- మీడియాతో హోంమంత్రి వంగలపూడి అనిత



విజయవాడ (చైతన్య రథం): సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎనిమిది రోజులపాటు 24 గంటలూ 'ఫ్లడ్ ఆపరేషన్స్'పై నిమగ్నమైవుంటే.. ప్రభుత్వం పై వైసీపీ చేస్తోన్న విష ప్రచారంపై హోంమంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితులకు పులిహోర ప్యాకెట్లు కూడా పంచని గత ప్రభుత్వ నాయకుడు పులిహోర కబుర్లు చెప్పడం విడ్డూరంగా ఉందని అనిత వ్యాఖ్యానించారు. 'వరద ముంపు ప్రాంతాల్లో ఎనిమిది రోజులుగా ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను ప్రపంచవ్యాప్తంగా అందరూ చూస్తున్నారు. ప్రకృతి వైపరీత్యంలో ఎవ్వరికీ ఏకష్టం రాకూడదని సీఎం చంద్రబాబు 8 రోజులుగా కలెక్టరేట్లోనే ఉండి 'ఫ్లడ్ ఆపరేషన్స్' పర్యవేక్షిస్తున్నారు. వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. అన్ని శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి దిశానిర్దేశం చేస్తున్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రీ వరద ప్రాంతాల్లో ఇంతగా పర్యటించింది లేదు. సీఎం ఆదేశాలతో అందరికీ మూడు పూటలా ఆహారం అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాం. ఇన్ని జరుగుతున్నా.. క్షుద్ర రాజకీయాలను అనుసరించే వైసీపీ దిక్కుమాలిన విమర్శలు చేయడం సిగ్గుచేటని హోంమంత్రి అనిత తీవ్ర విమర్శలు గుప్పించారు. విజయవాడలో ఇంకా కొన్నిచోట్ల నీరు నిల్వ ఉన్నమాట వాస్తవమేనని, ఆదివారం ఉదయం అల్పాహారం, మంచినీరు, పాల ప్యాకెట్లు సమృద్ధిగా సరఫరా చేశామన్నారు. విజయవాడ కలెక్టరేట్‌లో విలేకర్లతో మాట్లాడుతూ -ఆదివారం 3 లక్షలకు పైగా ఫుడ్ ప్యాకెట్లు, పాలు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ జరిగిందన్నారు. ధరలు నియంత్రణపైనా దృష్టిసారించి సీఎం ఆదేశాలతో రాయితీపై కూరగాయల విక్రయం జరుగుతోందన్నారు. 163 స్టోర్స్‌లో 5 లక్షల కేజీలకుపైగా కూరగాయల విక్రయాలు జరిగాయని, తాగునీటి సరఫరాకు 236 ట్యాంకర్లు పనిచేస్తున్నాయన్నారు. గత మూడు రోజుల్లో 60 వేల మందికి పైగా రేషన్ పంపిణీ జరిగిందని, ఫైర్ ఇంజన్ల ద్వారా యుద్ధ ప్రాతిపదికన ఇళ్లను శుభ్రం చేసే కార్యక్రమం జరుగుతోందన్నారు. ఇప్పటికే 20 వేల ఇళ్లకు పైగా శుభ్రం చేయడం జరిగిందన్నారు. 42 డ్రోన్ల సహాయంతో క్లోరినేషన్ చేస్తున్నామన్నారు.

గతంలో ముఖ్యమంత్రులు వరద ప్రాంతాల్లో ఒక్కరోజు మాత్రమే పర్యటించి వెళ్ళిపోయేవారని, సీఎం చంద్రబాబు హ్యూమానిటీ యాంగిల్‌లో కూడా ఆలోచించి పరిస్థితులన్నింటినీ పర్యవేక్షిస్తున్నారని అనిత వివరించారు. కుటుంబాన్ని, పండుగలను కూడా పక్కనపెట్టి సీఎం చంద్రబాబు ప్రజల కోసమే ఆలోచన చేస్తున్నారని, సీనియర్ ఐఏఎస్‌లు సైతం క్షేత్రస్థాయిలో అంతా పర్యవేక్షిస్తున్నారని వివరించారు.

వరద సాయంతో ముఖ్యమంత్రి పిలుపునివ్వడంతో ప్రజలు బాగా స్పందిస్తున్నారని, చిన్నపిల్లలు కూడా కిడ్డీ బ్యాంకుల్లో డబ్బులు తీసి విరాళాలు ఇస్తున్నారన్నారు. కానీ గత ప్రభుత్వ నాయకులు బెంగళూరులో కూర్చుని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని పరోక్ష విమర్శలు గుప్పిస్తూ.. విజయవాడలో 8 రోజులుగా వరద ప్రభావముంటే గత ప్రభుత్వ నాయకుడు వచ్చి ఇక్కడ 20 నిమిషాలు మాత్రమే ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు నిద్రాహారాలు మాని 3 రోజులుగా బుడమేరు దగ్గరే ఉండి అంతా సమీక్షించారని అంటూ.. ప్రజలంతా రాష్ట్ర ప్రభుత్వ చర్యలను హర్షిస్తున్నామని అనిత వ్యాఖ్యానించారు. ప్రకాశం బ్యారేజీలోకి కొట్టుకొచ్చిన బోట్లపై అనుమానాలు ఉన్నాయని, ఆ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందని హోంమంత్రి అనిత వెల్లడించారు. ఇక సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నట్లుగా వినాయక మండపాలకు ఎలాంటి చలాన్లు విధించ లేదని, మండపాలకు డబ్బులు వసూలు చేసే జీవోను జగన్ ప్రభుత్వం తీసు కొచ్చిందేనన్నారు. సీఎం చంద్రబాబుకు విషయం తెలియగానే రూపాయి కూడా వసూలు చేయొద్దని ఆదేశాలిచ్చారు' అని అనిత వెల్లడించారు.

# 100 రోజుల లక్ష్యాలపై దృష్టిపెట్టండి

- త్వరితగతిన మౌలిక వసతుల కల్పన
- శాఖల సమన్వయంతో ముందుకెళ్లండి
- టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు కొలుసు ఆదేశం
- శాఖ అధికారుల వరద సేవలు భేష్
- గృహ నిర్మాణ మంత్రి పార్థసారథి కితాబు



అమరావతి (చైతన్య రథం): పేదల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దేశిత వందరోజుల ప్రణాళిక లక్ష్యాల సాధనకు అధికారులు కృషిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ మంతి కొలుసు పార్థసారథి ఆదేశించారు. గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఆదివారం రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రగతి సమీక్షించారు.

వందరోజుల ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలు, వాటి సాధనలో పురోగతిని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వివరించారు. అదేవిధంగా మొత్తం మంజూరైన ఇళ్లు, పూర్తయిన ఇళు, వివిధ దశల్లో ఉన్న ఇళ్ల వివరాలను ఏపీ ఎస్‌హెచ్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజాబాబు వివరించగా.. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన వివరాలను ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ వివరించారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదలకు ఇళ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని, అధికారులు మరింత చొరవ చూపాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా దాదాపు ఏడు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని.. మిగిలిన ఇళ్లను 2025 మార్చినాటికి పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల వేగవంతానికి కృషి చేయాలన్నారు. ఎక్కడైనా ఏవైనా సమస్యలుంటే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి పనుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు.

లబ్ధిదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడంలో చేయిపట్టి నడిపించాలన్నారు. అదేవిధంగా కాలనీల్లో మౌలిక వసతులు కల్పనపైనా దృష్టిసారించి మంజూరు చేసిన పనుల పూర్తికి ఆయాశాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని గృహ నిర్మాణ అధికారులను ఆదేశించారు. రహదారుల ఏర్పాటుకు సంబంధించి పంచాయతీరాజ్ అధికారులతోనూ, మంచినీటి సరఫరాకు సంబంధించి గ్రామీణ నీటి సరఫరా అధికారులతోనూ కలిసి పని చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జల జీవన్ మిషన్ కింద మంజూరు చేసిన పనులను పూర్తిచేయాలని, అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో అమృత్ పథకం కింద పనులు చేపట్టేలా పురపాలక సంఘ అధికారులతోనూ సమన్వయం చేసుకోవాలన్నారు.

ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ వాటి ప్రభావం లేని పనుల పూర్తికి కృషిచేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యల్లో భాగస్వామ్యమవుతున్న గృహ నిర్మాణ అధికారులు, సిబ్బందిని మంత్రి పార్థసారథి ప్రశంసించారు.

# ప్రాథమిక నష్టం రూ.6.9వేల కోట్లు

- ఉమ్మడి కృష్ణాలో పంటలకు పెద్ద దెబ్బ
- సీఎం సహాయక చర్యలు మాటల్లో చెప్పలేం
- చంద్రబాబు కృషి మరెవరికీ సాధ్యం కాదు
- గత ప్రభుత్వ తప్పిదాలే విపత్తుకు కారణం
- మీడియాతో గనుల మంత్రి కొల్లు రవీంద్ర
- ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటన




మచిలీపట్నం (చైతన్య రథం): రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా 6,900 కోట్ల రూపాయలమేర నష్టం వాటిల్లినట్టు రాష్ట్ర గనులు భూగర్భవనరులు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి బుడమేరు ముంపు ప్రాంతాలైన చేగుర్తిపాడు, పుట్ట గుంట గ్రామాల్లో మర పడవలు, ట్రాక్టర్లలో పర్యటించారు. బుడమేరు- పుట్టగుంట వంతెన వద్ద నుండి బుడమేరులో మరపడవలలో ప్రయాణించి చేగుర్తిపాడు చేరుకున్నారు. అక్కడి గ్రామస్తులను పరామర్శించారు. గ్రామస్తులు మాట్లాడుతూ తాము 250 కుటుంబాలు ఉంటున్నామని, వరద నీరు ఇళ్లలోకి వచ్చిందని, 200 మంది సురక్షిత ప్రాంతాలకు వెళ్లారని, 50మంది మాత్రం గ్రామంలోనే ఉండి పశువులను చూసుకుంటున్నామన్నారు. మరో ఏడడుగులు బుడమేరు వస్తేగాని తమ ఇల్లు పూర్తిగా మునగవని, తమకు ఎప్పటికప్పుడు ఆహారము ప్రభుత్వం నుంచి అందుతోందని వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బుడమేరు వరద ఉధృతి ఎక్కువగా ఉందని, దాన్ని గమనించుకుంటూ జాగ్రత్తగా ఉండాలని, ఏమాత్రం ఇబ్బంది ఉన్నా సురక్షిత ప్రాంతానికి వచ్చేయాలని సూచించారు. అక్కడి నుంచి పుట్టగుంట గ్రామం చేరుకున్న మంత్రి బృందం ట్రాక్టర్ నడుపు కుంటూ గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు గ్యాస్ సిలిండర్లు సరఫరా అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేయగా పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు మీడియాతో మాట్లాడుతూ భారీ వర్షాలు,వరదల కారణంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలో పంటలు పెద్దఎత్తున దెబ్బతిన్నాయన్నారు. బుడమేరు ఉప్పొంగడం వలన విజయవాడ మునిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరుండి ప్రజలకు కావలసిన సహాయ సహకారాలు పర్యవేక్షిస్తున్నారన్నారు గత 7 రోజులుగా వరద బాధితులకు కావలసిన భోజనం, మంచినీరు, మందులు, ఇతర సదుపాయాలను ప్రభుత్వం తరపున కల్పించడం జరుగుతుందన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో వరదనీరు తగ్గిపోయాక ఇళ్లను,రహదారులను అగ్నిమాపక వాహనాల ద్వారా శుభ్రం చేస్తున్నామన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టడం జరిగిందన్నారు.వినాయక చవితి పండుగను సెక్రటేరియట్‌లోనే జరుపుకుని.. అక్కడి నుంచే వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు కావలసిన సదుపాయాలను కల్పించడం చంద్రబాబుకు తప్ప ఏ ముఖ్యమంత్రికి సాధ్యమని అన్నారు. గతంలో తమ ప్రభుత్వం డైవర్షన్ కెనాల్ కోసం 36వేల క్యూసెక్కులతో ప్రణాళిక సిద్ధం చేయగా ఆ పను లను గత ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. బుడమేరు ఉధృతి వలన విజయవాడ సహా దిగువనున్న పెనమలూరు, కైకలూరు, గుడివాడ నియోజకవర్గాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయన్నారు. వరద బాధితులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుందన్నారు. వచ్చే 3 లేదా 4రోజుల్లో వరద నీరు తగ్గిపోతుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ గుడివాడనియోజకవర్గం నందివాడ మండలంలో బుడమేరు వాగువలన చాలా దారుణ పరిస్థితి ఏర్పడిందన్నారు.కృష్ణడెల్టా సహాబుడమేరు ఉప్పొంగడం వలనపంట పొలాలన్నీ మునిగిపోయాయన్నారు. ప్రజలు కూడా చాలా ఇబ్బందులు పదుతున్నారన్నారు. గత ప్రభుత్వం కృష్ణడెల్టా కరకట్టలను బలోపేతం చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. మరలా ఇలాంటి పరిస్థితి రాకుండా పెద్దఎత్తున అధ్యయనం జరగాలని, ప్రజలు ఇబ్బంది పడకుండా ఒక ప్రణాళిక సిద్ధంకావాలన్నారు.ప్రపంచబ్యాంక్ గాని, నాబార్డుగాని,ఏషియన్ బ్యాంకుద్వారాగాని 2000 నుంచి 3000కోట్ల రూపాయల ఆర్థికసహాయంతో ఈ పనులు చేపట్టేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని వారిని ఆదుకుంటామన్నారు.

### చీరలు, దుప్పట్ల పంపిణీ

ఎంపీ బాలశౌరి,ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో కలసి మంత్రి కొల్లురవీంద్ర పులిగడ్డ-పల్లెపాలెం,ఎడ్లంక పల్లెపాలెంగ్రామాల్లో వరదబాధితులకు చీరలు,దుప్పట్లు పంపిణీ చేశారు. ఎడ్లంక వద్ద మంత్రి మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా వ్యవసాయ రంగానికి బాగా నష్టం జరిగిందన్నారు. పులిగడ్డ ఆక్విడక్ట్ పూర్తిగా మునిగి పైనఆరేడు అడుగుల నీరుప్రవహించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ తదితర రంగాలకు 6,900 కోట్లు నష్టంజరిగినట్లు ప్రాథమికఅంచనా అన్నారు. జిల్లాలో 45వేల హెక్టార్లలో వరి, పసుపు, కంద, అరటి పంటలునష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా అన్నారు. ఈ నెల 10లోగా ఎన్యూమరేషన్ నిర్వహించి, పంట నష్టం,ఇళ్ల నష్టం అంచనాలు రూపొందిస్తారని,11 నుంచి 16వరకు గ్రామసభల ద్వారా సోషల్ ఆడిట్ నిర్వహించి,18న కలెక్టర్ తుది జాబితా ప్రకటిస్తారన్నారు.





## వెగటు పుట్టిస్తోన్న బురద రాజకీయం!

### జగన్‌పై నక్కా ఆనందబాబు విసుర్లు



అమరావతి (చైతన్య రథం): బెంగుళూరు ప్యాలెస్‌లో కూర్చుని వరదలపై జగన్ చేస్తున్న బురద రాజకీయం వెగటు పుట్టిస్తోందని వేమూరు ఎమ్మెల్యే, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ తీరు మారకపోతే జగన్, ఆయన పార్టీ కూడా బుడమేరు బురదలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు. ఎనిమిది రోజులుగా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు అండగా నిలబడిన విషయం వైసీపీ కళ్లకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ సహాయ చర్యలపట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడాన్ని భరించలేకపోతోన్న జగన్.. విషపు ఆలోచనలతో వికృత ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితులకు సాయంగా ప్రకటించిన కోటి రూపాయలు ఏమయ్యాయి? ఎవరికిచ్చారో జగన్ లెక్కలు చెప్పాలని ఆనందబాబు డిమాండ్ చేశారు. వివరాలు ప్రకటించని పక్షంలో అది కూడా ఫేక్ అని ఒప్పుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకుడన్నవాడు చేతనైతే ప్రజలకు సాయం చేయాలి తప్ప, ప్రభుత్వపరంగా అందుతున్న సహాయక చర్యలను దెబ్బతీయకూడదని జగన్‌కు ఆనందబాబు హితవు పలికారు.

### బర్త్‌డే సెలబ్రేషన్ వద్దు

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా వేమూరు సెగ్మెంట్‌లోని కొల్లూరు, భట్టిప్రోలు లంక గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయని, రైతులు వేసిన పంటలన్నీ జలదిగ్బంధంలో ఉండి కష్టాల్లో ఉన్నారన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో మంగళవారం జరుపుకోవాల్సిన జన్మదిన వేడుకలకు దూరంగా ఉండదలచుకున్నట్టు ఆనందబాబు ప్రకటించారు. కార్యకర్తలు తన మనసు అర్థం చేసుకోని సెలబ్రెషన్లు నిర్వహించవద్దని, ఆరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు వరద ముంపు గ్రామాలలో పర్యటన ఉంటుందని ఆనందబాబు పేర్కొన్నారు.

## సీఎం సహాయనిధికి విశ్వసముద్ర రూ.2కోట్లు





అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి వరద బాధితులకు పలువురు విరాళం అందించారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం పలువురు విరాళాలానికి సంబంధించిన చెక్కులను సీఎంకు అందజేశారు. విశ్వసముద్ర ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.2 కోట్లు, శిద్ధా రాఘవరావు రూ.25 లక్షలు, శిద్ధా సూర్యప్రకాష్‌రావు, శిద్ధా హనుమంతురావు రూ.25 లక్షలు, ఒంగోలుకు చెందిన హర్షిణి కాలేజ్ ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ రూ.10 లక్షలు, సుదనగుంట వెంకటనరసింహారావు, భగీరథ కెమికల్స్ ఎండీ సింగవరపు చంద్రశేఖర్ రూ.10 లక్షలు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ నిడమానూరి నాగేశ్వరరావు రూ.2 లక్షలు, కాకతీయ సేవా సమితి రూ.2 లక్షలు, పులి వెంకటేశ్వర్లు రూ. లక్ష, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రూ.50 వేలు, కరుసుల శైలజ రూ.50 వేలు,పీఎల్ఆర్ స్టోన్ క్రషర్ రూ.50 వేలు, ప్రకాశం జిల్లా సూర్య బలిజ సంఘం సమాఖ్య రూ.25వేలు అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు.









చైతన్యరథం

# మానసిక స్థైర్యాన్నివ్వండి!

- వరద బాధితులు వత్తిడిలో ఉంటారు..
- వారికి ఉపశమనం కలిగించడం మన బాధ్యత
- సర్వే బృందాలకు వైద్య మంత్రి సత్యకుమార్ సూచన
- 150 బృందాలతో వ్యాధులపై నాలుగు రోజుల సర్వే
- సర్వే సిబ్బందికి శిక్షణనిచ్చిన వైద్య ఆరోగ్య శాఖ




విజయవాడ (చైతన్య రథం): విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులవ్యాప్తిపై రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం నుంచి ఇంటింటి సర్వే చేపట్టనుంది. నాలుగు రోజుల సర్వేకోసం 150 వైద్య బృందాలను నియమించారు. ప్రతి బృందంలో ముగ్గురు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఒక ఏఎన్ఎం ఉంటారు. ముంపునుంచి బయటపడిన 32 మునిసిపల్ వార్డుల్లో సర్వే జరుగనుంది. దగ్గు, జలుబు, జ్వరం, బీపీ, మధుమేహం, చర్మవ్యాధులు, పాము మరియు తేలు కాట్లు, గాయాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తారు. ఇప్పటివరకు ఆరోగ్య శాఖ అందజేసిన లక్షకుపైగా అత్యవసర మందుల కిట్ల లభ్యత, మందుల అవసరాలకు సంబంధించిన సమాచారాన్ని సిహెచ్‌వోలు ఈ సర్వేకోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొందుపరుస్తారు.

కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు వ్యాధి తీవ్రతను బట్టి సమీపంలోని అర్బన్ పిహెచ్‌సీకి కానీ, మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు, ప్రభుత్వాసుపత్రులకు పంపిస్తారు. కిట్లు అందని వారికి వెంటనే సిహెచ్‌వోలు అందిస్తారు. కిట్లలో లేని ప్రత్యేక మందులు ఏమైనా అవసరమైతే వాటిని మరుసటి రోజు ఆయా సచివాలయాలకు సంబంధించిన ఎఎన్ఎంలు ఆయా కుటుంబాలకు అందిస్తారు

ఈ సర్వేతో వరదల కారణంగా ప్రబలిన వ్యాధులు, ఏయే ప్రాంతాల్లో వాటి తీవ్రతఉందో తెలుసుకుని వైద్య సహాయం అందించే వీలుంటుందని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. విపత్కర పరిస్థితుల్లో బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న సందేశాన్ని ప్రజలకు అందించేందుకు సర్వే చేపట్టి, ఆమేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

ఇంటింటి సర్వే చేపట్టనున్న సిహెచ్‌వోలకు మంత్రిత్వ శాఖ ఆదివారం విజయవాడలో నిర్వహించిన శిక్షణా శిబిరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సర్వే లక్ష్యాల్ని వివరించారు. విపత్తుకు గురైన సాటి ప్రజల్ని ఆదుకోవడం మానవతా వాదమని, దీంతోపాటు వైద్య సిబ్బందికి అవసర సమయాల్లో ప్రజలకు తగు సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని వివరిస్తూ.. సర్వేను చిత్తశుద్ధితో నిర్వహించి ప్రజామన్నన పొందాలని ఉద్బోధించారు. వరదల్లో నష్టపోయిన ప్రజలు మానసిక ఒత్తిడికి గురయ్యారని, వారికి తగు సలహాలిచ్చి మానసిక ఒత్తిడిని తగ్గించాలని సత్యకుమార్ సూచించారు. బాధితులతో ఏవిధంగా మాట్లాడాలి, ఒత్తిడిని తగ్గించడానికి ఎటువంటి సలహాలివ్వాలన్న అంశంపైనా మానసిక వైద్య నిపుణులతో సలహాలిప్పించారు. మానసిక ఒత్తిడితోపాటు వచ్చే నిద్రలేమి, అసహనం, అభద్రత వంటి లక్షణాల్ని తగ్గించేందుకు తగు మందుల్ని అందించేలా చూడాలని మానసిక వైద్యులు సూచించారు.

సర్వే సమయంలో వివిధ రకాల వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు తగు సూచనలు చేయాలని వైద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు కోరారు. వరద బాధిత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, అమేరకు వైద్య బృందాలు ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ హరికిరణ్ ఈ సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌ను సర్వే బృందాల సభ్యులకు వివరించారు. వరద బాధిత ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ 181 వైద్య శిబిరాల్ని నిర్వహిస్తోందని, వివిధ వార్డు సచివాలయాల కేంద్రాల పరిధిల్లోని ఆ శిబిరాలకు అవసరాల మేరకు బాధితుల్ని పంపాలని ఆయన కోరారు. సర్వే ఫలితాల మేరకు ఎప్పటికప్పుడు అవసరమైన మందుల్ని అందిస్తామని ఆయన తెలిపారు.

# ప్రతి బాధితునికీ న్యాయం

- నిబద్ధతతో వాస్తవ గణాంకాల నమోదు
- ఎన్యూమరేషన్ బృందాలకు సిసోడియా దిశానిర్దేశం



అమరావతి (చైతన్య రథం): భారీ వర్షాలు, వరద ముంపుతో నష్టపోయిన ప్రతిఒక్కరికీ న్యాయం జరగాల్సిన అవసరముందని.. ప్రభుత్వం ఇదే ఆలోచనతో ముందుకెళ్తోందని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, భూపరిపాలన, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా అన్నారు. వరద ముంపు నష్టాలను నమోదు చేసేందుకు ఏర్పాటు చేసిన ఎన్యూమరేషన్ బృందాల సభ్యులకు ఆదివారం సిసోడియా నేతృత్వంలో స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిసోడియా మట్లాడుతూ విజయవాడ నగరం, గ్రామీణ ప్రాంతాల్లో 170 సచివాలయాల పరిధిలో రెండు లక్షల 30 వేలకు పైగా నివాసాల్లో నష్టాన్ని గణించనున్నట్టు తెలిపారు. విజయవాడ రూరల్ మండలంలోని ఐదు గ్రామాలు సైతం నష్టపోయాయన్నారు. అపారమైన వరద నష్టం అంచనాలో 149మంది తహశీల్దార్లతో సహా పలువురి సేవలు వినియోగించుకుంటున్నామని, వీరందరినీ వివిధ జిల్లాల నుంచి తీసుకోవడం జరిగిందన్నారు. గణనలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ప్రతి వార్డుకు ఒక ఐఏఎస్ అధికారి పర్యవేక్షిస్తారన్నారు. ఒక వార్డు లేదా గ్రామ సచివాలయం పరిధిలో 10 గణన బృందాలు ఉంటాయని.. ఈ బృందాలు ఇంటింటి సర్వే నిర్వహించి అవసరమైన సమాచారాన్ని ఇళ్లు, వాణిజ్య వ్యాపార సంస్థల నుంచి తీసుకుంటారని సిసోడియా స్పష్టం చేశారు. కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల నష్టాల గణన కోసం 200 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. నష్టపోయిన వారందరికీ పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా ఎన్యూమరేషన్ పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, ప్రభుత్వపరంగా నిర్వహించే కార్యక్రమానికి బాధితులు పూర్తిసహకారం అందించాలని కోరారు. మొత్తం సమాచారాన్ని బాధితుల సమక్షంలోనే ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నిక్షిప్తం చేస్తారని సిసోడియా పేర్కొన్నారు. బాధితులు ఎంతో ఆవేదనతో ఉంటారని.. వారి బాధను అర్థంచేసుకొని మనస్ఫూర్తిగా సహాయ సహకారాలు అందించి, కష్టంనుంచి గట్టెక్కెలా చేయడంలో ఎన్యూమరేషన్ బృంద సభ్యులు కీలకంగా వ్యవహరించాలని సిసోడియా సూచించారు. అదనపు సిసిఎల్ ఎ ప్రభాకర్‌రెడ్డి మూడురోజుల కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారన్నారు. శిక్షణ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి ఎ సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ జి సృజన, డీఆర్‌వో వి శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీశంకర్, ఎన్యూమరేషన్ బృందాలు పాల్గొన్నాయి.

# జగన్‌ది బురదరాజకీయం!

- బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని విమర్శలా..
- చంద్రబాబు అకుంఠిత కృషి కనిపించడం లేదా
- విపత్తుకు కారకుడు జగనేనన్నది ప్రజల మాట
- దానికి.. జగన్ సమాధానం చెప్పగలడా?
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల సూటిప్రశ్న



అమరావతి (చైతన్య రథం): జగన్‌రెడ్డి రాష్ట్రంలో బురద రాజకీయం చేస్తున్నారు. బెంగళూరు ప్యాలస్‌లో కూర్చుని పంచభక్ష్య పరమాన్నాలు తింటూ.. విజయవాడలో వరద బాధితుల మధ్య మోకాళ్ళలోతులో పర్యటిస్తూ.. బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న చంద్రబాబును విమర్శించటం జగన్ దగుల్బాజీ రాజకీ యానికి నిదర్శనం' అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య దుయ్యబట్టారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వ హించిన మీడియా సమావేశంలో వర్ల మాట్లాడుతూ.. బుడమేరు వరదలకు కారకుడు జగనేనని రాష్ట్ర ప్రజలు అంటున్నారు. సమాధానం చెప్పే దమ్ము జగన్‌కు ఉధా? అని ప్రశ్నించారు. విపత్తునుంచి ప్రజలను రక్షించేందుకు రోజుకు 22 గంటలు పనిచేస్తూ.. రెండుగంటలు విశ్రాంతి తీసుకుంటున్న బాధ్యతాయుతమైన నాయుడు చంద్రబాబును జగన్ విమర్శించడం బురద రాజకీయానికి పరాకాష్ఠ అన్నారు. పాస్‌పోర్టు అనుమతి రాలేదు గనుక తప్పనిసరి పరిస్థితుల్లో బాధితుల పరామర్శకు వచ్చాడు తప్ప, ప్రజలపై ప్రేమ కాదని దుయ్యబట్టారు. 'లండన్ వెళ్లి కూతురుని పలకరించటానికి ఐదేళ్ల పాస్‌పోర్ట్ కావాలని ఒత్తిడి చేయడానికి అసలు కారణం ఏంటి? పాస్ పోర్టు అనుమతిపై జగన్ వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. జగన్ లండన్ వెళ్తే తిరిగి వస్తారడని గ్యారెంటీ లేదు. విజయ్‌మాల్యా, నీరజ్ మోడీ తరహాలో లండన్‌లోనే జగన్ స్థిరపడిపోవాలని అనుకుంటున్నాడా.? శనివారం బెంగళూరు రాజమహల్‌లో స్థానిక కాంగ్రెస్ నాయకులకు విందుచ్చి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేసిన విషయం వాస్తవం కాదా..! మీకు ధైర్యం ఉంటే కాంగ్రెస్ నాయకులతో ఏమి మాట్లాడారో చెప్పండి.. జగన్. "ఇండియా కూటమి"లో చేరడానికే బెంగుళూరులో కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారని వర్ల దుమ్మెత్తిపోశారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడానికి కారణం జగనేనని, ఇసుక మాఫియాతో 33మందిని పొట్టనపెట్టుకున్నది జగనేనని వర్ల దుయ్యబట్టారు. అన్నమయ్య వరదలల్లో గిరిప్రసాద్ అనే పూజారి కుటుంబానికి చెందిన 9మంది చనిపోవడానికి జగన్ అసమర్థతే కారణమన్నారు. ప్రకాశం బ్యారేజీ గేట్లు దెబ్బతినడానికి కారణం జగన్ కాదా..? బ్యారేజీ గేట్లను 4 పడవలు ఢీకొట్టడంలో జగన్, సజ్జల కుట్ర లేదా? అని నిలదీశారు. ఆ పడవలు వైసీపీ నాయకులు మాజీ ఎంపీ సురేష్, తలశిల రఘురాం అనుచరులవేనని బయటపడింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేసి కుట్ర వెలికి తీయాలి.

విజయవాడలో వచ్చిన వరదలకు అనేకమంది నాయకులు, హీరోలు, సామాన్య ప్రజలు విరాళాలు అందించారు. వరదల్లో ఇంత నష్టం జరిగినా రూ.లక్షల కోట్లు సంపాదించిన జగన్ కోటి రూపాయలు విరాళం ఇవ్వటం హాస్యాస్పదం అని ఎద్దేవా చేశారు. బురద రాజకీయం చేస్తున్న జగన్‌కు రాష్ట్ర ప్రజలు సరైన సమాధానం చెప్తారని హెచ్చరించారు. చంద్రబాబు ఎనిమిది రోజులనుంచి కలెక్టరేట్‌లోనే ఉండి చేస్తున్న పనితీరును కేంద్ర మంత్రులు సహా అందరూ అభినందిస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకులకు ధైర్యముంటే ప్రజాక్షేత్రంలోకి రావాలని వర్ల రామయ్య పిలుపునిచ్చారు.

# అబద్ధాలపై పుట్టిన పార్టీని అవే అబద్ధాలతో కాపాడాలని జగన్ పాట్లు

◆ మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే

జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): అబద్ధాల పునాదులపై పుట్టిన వైసీపీని అవే అబద్ధాలతో కాపాడుకోవాలని మాజీ సీఎం జగన్ పాట్లు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు ఎద్దేవా చేశారు. వరదల్లో నష్టపోయిన బాధితులకు ఆహార పొట్లం గానీ, నీళ్ల సీసా గానీ అందించకుండా బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని బురదరాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ ఇదే కొనసాగిస్తే అతడి మెదడులో పేరుకుపోయిన బురద తొలగించడానికి ఒక ఫైర్ ఇంజిన్‌ను బెంగళూరుకు పంపించాలని ముఖ్యమంత్రిని కోరాల్సి వస్తుందన్నారు. విజయవాడ వరద సహాయ చర్యలకు సంబంధించి ప్రభుత్వం ఉందా అంటూ జగన్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన వ్యాఖ్యలపై ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఎమ్మెల్యే జీవీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసలే సైకో అయిన జగన్ ఓటమి నైరాశ్యంలో మరింత ఉన్మాదం పట్టి రాష్ట్రం పాలిట ప్రకృతివైపరీత్యాలను మించిన విపత్తుగా పరిణమించాడని ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడను వరదలు ముంచెత్తిన తొలిరోజు నుంచి జగన్ ఇదే తీరుగా ప్రవర్తిస్తున్నాడన్నారు జీవీ. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిక్షణం ప్రజల్ని వరదకష్టం నుంచి ఎలా బయటపడేయాలని ఆలోచిస్తుంటే జగన్ ఎలా చిచ్చురేపాలని కుట్రలు చేస్తున్నాడన్నారు. కోర్టు అనుమతించి పాస్‌పోర్ట్ వచ్చి ఉంటే లండన్ విహారయాత్రలకు వెళ్లిపోవాలనుకున్న వ్యక్తి, అది వీలుకాక రాజకీయ విమర్శలతో పొద్దుపుచ్చుతుండడాన్ని ప్రజలూ గమనిస్తున్నారు జీవీ. ఇప్పుడు వరద బాధితులకు కావాల్సింది మానవతాసాయం తప్ప సాక్షిలో తప్పుడు కథనాలు, సోషల్ మీడియాలో వెర్రి పోస్టులు, ప్రభుత్వానికి సవాళ్లు కాదని జగన్ గమని స్తే మంచిదన్నారు. ఆఖరి బాధితుడికీ సాయం అందుతుందని మొదటిరోజే సీఎం చంద్ర బాబు హామీ ఇచ్చారని, వారం రోజులుగా అదే చేసి చూపిస్తున్నామన్నారు. సీఎం సహా రాష్ట్ర ప్రభుత్వం మొత్తం విజయవాడ వీధుల్లోనే ప్రజలకు అందుబాటులో ఉందని, బెంగళూర్ ప్యాలె స్‌లో పబ్జీ ఆడుకుంటున్న జగన్‌కు ఇవేమీ కనిపించక పోవడం దురదృష్టకరమన్నారు. బుడమేరు వాగుకు పడిన 3గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చి నగరాన్ని ముంపు నుంచి బయటపడేస్తుంటే అభినందించాల్సి పోయింది విమర్శలు చేయడం బాధాకరం, బాధ్యతారాహిత్యమన్నారు. బాధితులు అందరికీ వీధుల్లో వారి చెంతకే ఉచితంగా నిత్యావసరాలు, పాలు, చౌకధరలపై టన్నులకొద్దీ కూరగాయలు అందిస్తున్నాం అని, అది కూడా జగన్‌కు కనిపించకపోతే ఏం చేయగలమని వాపోయారు. రాష్ట్రానికి అయిదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన జగన్ రెడ్డికు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్యాలెస్ వదిలి సహాయచర్యల్లో పాల్గొని ఉండేవాడన్నారు. ఇప్పటికైనా ప్రజలకు సాయం అందుతుందో లేదో జగన్ విజయవాడ వీధుల్లో నుంచి మాట్లాడితే బావుంటుందని హితవు పలికారు.

# వడ్లమన్నాడు డ్రైనేజీని పరిశీలించిన ఎమ్మెల్యే వెనిగండ్ల



వడ్లమన్నాడు: గుడివాడ నియోజకవర్గం, గుడ్లవల్లేరు మండలంలోని వడ్లమన్నాడు డ్రైనేజీని ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, గుడివాడ నియోజకవర్గ శాసన సభ్యులు వెనిగండ్ల రాముతో కలిసి పరిశీలించారు. జిల్లాలో ఇటీవల కురిసిన అధిక వర్షాలు, ముంచెత్తిన వరదలతో పంట కాలువలతో పాటు డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వడ్లమన్నాడు వద్ద డ్రైనేజీని పరిశీలించి రైతులతో మాట్లాడారు. తమ పంట పొలాల్లోని నీరు డ్రైనేజీలోకి వెళ్లకపోగా ఎగదన్నుతోందని, మరోపక్క పంట కాలువలు పొంగి ప్రవహించి పంట చేలల్లోకి చేరి మునకన పడుతున్నాయని, తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్ ని కోరారు. ఈ క్రమంలో వారు పొక్లెయిన్ తో డ్రైనేజీలోని గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత పనులను పరిశీలించి అందుకు సంబంధించిన పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొతవరం పునరావాస కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్.. గుడ్లవల్లేరు మండలంలోని కొతవరం పునరావాస కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, గుడివాడ నియోజకవర్గ శాసన సభ్యులు వెనిగండ్ల రాముతో కలిసి సందర్శించారు. వారికి అందిస్తున్న భోజనం ఇతర సదుపాయాలను పునరావాస కేంద్రంలోని బాధితుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వారు బాధితులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పునరావాస కేంద్రంలో ఉండకుండా కొంతమంది బయటకు వెళ్ళిపోతున్నారని, శ్రమకోర్చి వారందరినీ తిరిగి సెంటర్కు తీసుకొస్తున్నామని అధికారులు కలెక్టర్కు వివరించారు. మీ సంరక్షణ కోసమే ఇదంతా చేస్తున్నామని, అధికారులతో సహకరించి పరిస్థితులు సాధారణస్థితికి వచ్చేంతవరకు పునరావాస కేంద్రంలోనే సురక్షితంగా ఉండాలని కలెక్టర్, ఎంఎల్ఏ బాధితులకు సూచించారు. డ్రైనేజీ శాఖ, రెవెన్యూ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# వరద సహాయక చర్యలను పరిశీలించిన మంత్రి సవితమ్మ

విజయవాడ (చైతన్యరథం): నగరంలోని ఫ్రూట్ మార్కెట్ సమీపంలో 8 ట్రాక్టర్లతో వరద బాధితుల కోసం ఆహారం పొట్లాలను తరలిస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడికి వెళ్లి వరద బాధితులకు అందిస్తున్న ఆహారాన్ని మంత్రి సవితమ్మ పరిశీలించారు. అనంతరం 56వ డివిజన్లో పాత రాజేశ్వరిపేటలో ఇంటింటికి వెళ్లి ఆహార పొట్లాలు, పాలు పంపిణీ చేశారు. బాధితుల దగ్గరకి వెళ్ళి వారి ఇళ్లను పరిశీలించారు. అనంతరం బాధితులతో మాట్లాడుతూ... మీ ఇళ్లను ప్రభుత్వమే శుభ్రం చేయిస్తుందని, ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా మీకు అందుతున్నాయా లేదా అని బాధితులను మంత్రి సవితమ్మ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ విజయ్ కుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన కన్నా

విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో 6వ రోజు పర్యటించిన టీడీపీ ఎమ్మెల్యే

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగరాన్ని భారీ వరదలు అతలాకుతలం చేశాయని, వరద తగ్గినప్పటికి పరిసరాలన్ని బురదతో నిండిపోయాయని టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. ఆదివారం విజయవాడ 15వ డివిజన్ పరిధిలో 6వ రోజు ఆయన పర్యటించారు. వరద బాధితుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అక్కడి పరిస్థితులను పరిశీలించారు. 15వ డివిజన్లో నిలిచి ఉన్న వరద నీటిని మోటార్ల సహాయంతో దగ్గరుండి తోడించారు. కాలువల్లో మురుగు, రోడ్లపై చెత్త తొలగించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. బ్లీచింగ్ చల్లాలని, ఫాగింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు. నగరంలో పది వేల మందితో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ప్రతి వార్డు, సచివాలయాల వద్ద వైద్య శిబిరాల నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు డివిజన్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధర్మవరానికి సాటి మరేది లేదు

◆ చేనేత రంగంలోనే కాదు..

తోలుబొమ్మల కళలో అగ్రగామే

◆ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ

ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్

◆ జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న శివమ్మకు సన్మానం

◆ శివమ్మ ధర్మవరం యువతకు

స్ఫూర్తిగా నిలుస్తారు



చేనేత రంగంలోనే కాదు.. తోలుబొమ్మల కళలో కూడా ధర్మవరంకి సాటి మరేది లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారిణీ దళవాయి శివమ్మకు కేంద్ర ప్రభుత్వం శిల్పగురు అవార్డు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేసింది. పరిటాల శ్రీరామ్, జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి స్వయంగా నిమ్మలకుంట గ్రామానికి వెళ్లి శివమ్మను అభినందించారు. ఆమెను ఘనంగా సత్కరించి.. శివమ్మ ప్రతిభను స్వయంగా చూశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో హస్తకళల విభాగంలో తోలుబొమ్మపై పెయింటింగ్ వేస్తున్న దళవాయి శివమ్మ మాత్రమే అవార్డుకు ఎంపిక కావడం ఆమె ప్రతిభకు తార్కాణం అని కొనియాడారు. తోలుపై శివమ్మ వేసిన శ్రీకృష్ణ చరిత పెయింటింగ్, విశ్వరూప హనుమాన్ తోలుబొమ్మ ఎంతో అద్భుతంగా ఉందన్నారు. కంప్యూటర్ యుగంలో కూడా హస్తకళతో జాతీయ స్థాయిలో అందర్నీ అశ్చర్యానికి గురి చేశారన్నారు. వాస్తవంగా చేనేత రంగంతో పాటు తోలుబొమ్మల తయారీ, పెయింటింగ్ ఎంతో కష్టం, ఓపికతో కూడకున్న పని అన్నారు. ఇందులో ఆదాయం తక్కువగా ఉన్నా.. వారు అనాదిగా వస్తున్న వృత్తిని మాత్రం మానలేదన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మరింత చేయూతనందించే ప్రయత్నం చేస్తామన్నారు. కలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని పరిటాల శ్రీరామ్ అన్నారు.

# రాష్ట్రంలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరిగేందుకు కృషి చేస్తా

◆ ఏసిఏ అధ్యక్షుడిగా ఎంపి కేశినేని శివనాథ్ ఎన్నిక

◆ప్రకటించిన రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్

◆తొలి నిర్ణయం.. సీఎం సహాయ నిధికి కోటి రూపాయల విరాళం

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో ఇప్పటి వరకు ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లకు విశాఖ స్టేడియం ఒక్కటే వేదిక కాగా, మంగళగిరి, కడప స్టేడియాల్లో కూడా అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరిపించేందు కృషి చేస్తానని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎంపి కేశినేని శివనాథ్ చెప్పారు. ఏసిఏ ప్రత్యేక సర్వ సభ సమావేశం




ఆదివారం బందరు రోడ్డులోని లెమన్ ట్రీ హెూటల్ లో జరిగింది. ఏసిఏ నూతన అధ్యక్షుడిగా విజయవాడ ఎంపి, కర్నూల్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ ప్రకటించారు. ఏసిఏ ఇతర పదవులకూ కేశినేని శివనాథ్ ప్యానల్ ఎన్నికైంది. ఏసిఏ అధ్యక్ష పదవి జరిగిన ఎన్నికల్లో ఎంపి కేశినేని శివనాథ్ ప్యానల్ కు పోటీగా మరో ప్యానల్ ఎవరు నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో ఏసిఏ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు అయింది. ఇక కేశినేని శివనాథ్ ప్యానెల్‌లో ఉపాధ్యక్షుడిగా వెంకట ప్రశాంత్, కార్యదర్శిగా సానా సతీష్, జాయింట్ సెక్రటరీగా విష్ణు కుమార్ రాజు, కోశాధికారిగా దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్ గా గౌరు విష్ణు తేజ్ ఎన్నికయ్యారు. ఏసిఏ ప్రత్యేక సర్వ సభ సమావేశం అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ... ఏసిఏ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం శుభపరిణామం అన్నారు. పలు క్రికెట్ అసోసియేషన్స్ లో ఎన్నికలు రాజకీయ జోక్యం వుంటుందని... అలాంటిదేమి లేకుండా ఈ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగాయన్నారు. ఏసిఏ అధ్యక్షుడిగా వరద బాధితుల సహాయర్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కి కోటి రూపాయలు ఇచ్చేందుకు తొలి నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఏసిఏ సభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు కోటి రూపాయల విరాళం అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో యువత అందరికీ క్రికెట్ వసతులు అందుబాటులో వుండే విధంగా కృషి చేస్తామన్నారు. టాలెంట్ వుండి అవకాశాలు అందుకోలేకపోతున్న క్రికెటర్స్ అందరికీ ఏసిఏ మద్దతుగా నిలబడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకుల్లో వున్న క్రికెట్ టాలెంట్ ను వెలుగులోకి తీసుకువస్తామన్నారు. అనంతరం ఏసిఏ సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్ ను అభినందించారు.



## వరద బాధితులకు రైల్వే ఉద్యోగి రూ.లక్ష విరాళం

గుంటూరు (చైతన్యరథం): వరద బాధితులను ఆదుకోవడంలో పెమ్మసాని చంద్రశేఖర్ స్ఫూర్తితో పలువురు దాతలు స్పందిస్తున్నారు. బాధితులకు అండగా నిలిచేందుకు ముందుకొస్తున్నారు. గుంటూరుకు చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణ మూర్తి, ఆయన కుటుంబీకులు కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ. లక్ష ప్రకటించారు. అందుకు సంబంధించిన చెక్కును గుంటూరులోని ఎంపీ కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కి ఆదివారం అందించారు. వరద బాధితులకు సహకారం అందించిన సత్యనారాయణమూర్తి కుటుంబాన్ని పెమ్మసాని అభినందించారు.

# జగన్ తలకిందులుగా తపస్సు చేసినా అబద్ధాల్ని నిజం చేయలేడు

◆విజయవాడలో వరద సహాయ చర్యలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి

విజయవాడ (చైతన్యరథం): వరదలకు కారణాలు, ముంపు బాధితులకు అందుతున్న సాయంపై వైసీపీ అధ్యక్షుడు జగన్ తలకిందులుగా తపస్సుచేసిన అబద్ధాల్ని నిజం చేయలేడని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్రం మొత్తం తమ ఇంట్లోనే ఆపద వచ్చినట్లు ఆందోళనకు గురై విజయవాడ ప్రజలకు చేతనైనంతా సాయం చేస్తుంటే జగన్ మాత్రం మానవత్వం మరిచి కుటిల రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 45వ డివిజన్‌లో వరద సహాయ చర్యలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... పలు ప్రాంతాల్లో వరద తగ్గడంతో సహాయ చర్యలు మరింత ముమ్మరం చేశామన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలిసి స్థానిక సితార కూడలి, జోజినగర్, కబేళా సెంటర్, తదితర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అందించాల్సిన సాయం, అవసరాలపై సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని బాధితులకు ఆహారం, తాగునీరు, పాలు, బిస్కెట్లు, కూరగాయలు, బియ్యం, నిత్యావసర సరకులు, వైద్య సేవలు సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది నిరంతరాయంగా పనిచేస్తున్నారన్నారు. ముంపు బాధితులతో



నేరుగా మాట్లాడి అందుతున్న సాయం, దానిపై వారి సంతృప్తి స్థాయిని కూడా తెలుసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. అనారోగ్య బాధితులకు వైద్య సేవలు అందించడంతో పాటు మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, సున్నం పిచికారీ చేపట్టినట్లు కూడా తెలిపారు ప్రత్తిపాటి. 45వ డివిజన్‌లో పరిస్థితిని పరిశీలించేందుకు వచ్చిన మంత్రి అచ్చెన్నాయుడికి అక్కడ అందుతున్న సహాయ చర్యలను వివరించారు. బాధితులకు బియ్యం, నిత్యావసర సరకుల పంపిణీ సజావుగా సాగాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. వరద మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో బాధ్యులైన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరద ముంపులో నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు వరద వచ్చిన నాటి నుంచి ఇంటికి కూడా వెళ్లకుండా క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని, ఏడు పదుల వయస్సులోనూ యువకుడిలా ఆయన చూపిస్తున్న వేగమే తమందరికీ స్ఫూర్తినిస్తోందన్నారు. ఒకరకంగా పదిమందికి మంచిచేయాలనే సంకల్పంతో పాటు చంద్రబాబు ప్రేరణతోనే నాయకులంతా ప్రజలకు అండగా నిలుస్తున్నారని, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు సహాయక చర్యల్లో పాల్గొంటూ మేమున్నాం అనే భరోసా ప్రజలకు కల్పిస్తున్నారని తెలిపారు. విజయవాడ ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పకుండా న్యాయం చేస్తారని స్పష్టం చేశారు.

# చెరువుల గండ్ల పూడ్చివేతకు యుద్ధప్రాతిపదికన చర్యలు

◆పనులు నిర్విరామంగా కొనసాగాలని

ఎమ్మెల్యే వసంత విజ్ఞప్తి

మైలవరం (చైతన్యరథం): మైలవరం నియోజకవర్గ పరిధిలో చెరువుల గండ్లు పూడ్చివేతకు యుద్ధప్రాతిపదికన విస్తృతంగా చర్యలు చేపట్టినట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. ఈ మేరకు గుత్తేదారులు ఎస్.ఈ పి.ఎల్ కృష్ణమోహన్, మరో కాంట్రాక్టర్ శివశంకర్ కి ప్రభుత్వం ప్రత్యేకంగా బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆకువాని చెరువుకు పూడ్చివేత పనులను దగ్గరుండి పర్యవేక్షించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఇప్పటికే గండిని పూడ్చివేయించారు. మైలవరం నియోజకవర్గంలో హవేలి ముత్యాలంపాడుతో పాటు వివిధ గ్రామాల్లో ఆయన ఆదివారం పర్యటించారు. చెరువుల గండ్లు పూడ్చివేత పనులను స్వయంగా పర్యవేక్షించారు. ప్రజలతో పాటు, రైతు సోదరులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులందరూ చెరువులకు పడిన గండ్లను పూడ్చివేతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే క్రమంలో అందరూ బాధ్యతయుతంగా ఉండాలన్నారు.



# వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్ కమిటీ సహకారంతో టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం వద్ద "విజయవాడలోని వరద బాధితులకు కూరగాయలు, నిత్యావసర సరుకుల వాహనాలకు" ఎమ్మెల్యే గళ్లా మాధవి జెండా ఊపి పంపారు. ఈ సందర్భముగా గళ్లా మాధవి మాట్లాడుతూ... ఆపద సమయంలో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి, తమకు తోచిన విధంగా ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఇందులో భాగంగానే బీసీ సెల్ మరియు 29వ డివిజన్ కమిటీ, విజయవాడ సమీపంలోని ఒకలంక గ్రామం మొత్తం నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు ముందుకు రావటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ మహబూబ్ సుభాని, మల్లె ఈశ్వరావు, అడక శ్రీనివాసరావు, వేముల కొండశ్రీను, ముత్తినేని రాజేష్, దామంచర్ల శ్రీనివాస్‌రావు, మేకం సైదయ్య, తమ్మిశెట్టి రాంప్రసాద్, రాము, ఓర్చు శ్రీనివాసరావు, గుర్రం ప్రసాద్, మొవ్వ వేణుబాబు పాల్గొన్నారు.



# వాంబే కాలనీ డ్రైనేజీ సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తాం

◆మంత్రులు వంగలపూడి, అనగానిలతో కలిసి పర్యటించిన ఎంపీ కేశినేని చిన్ని

◆ట్రాక్టర్‌పై ఎక్కి ముంపు ప్రాంతాలు పరిశీలన

◆వరద బాధితులకు దుప్పట్లు, పచ్చళ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ



విజయవాడ (చైతన్యరథం): వరద ముంపు తగ్గిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టామని, నిత్యావసర సరుకుల పంపిణీ చేయటంతో పాటు, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా డ్రోన్స్ ద్వారా లిక్విడ్ బ్లీచ్లింగ్ స్ప్రే చేస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ప్రజలందరూ కొన్ని రోజుల పాటు కాచి చల్లార్చిన నీళ్లు మాత్రమే తాగాలని శివనాథ్ సూచించారు. రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ లతో కలిసి ఆదివారం వరద ముంపు ప్రాంతాలైన కండ్రిక, వాంబే కాలనీల్లో ఎంపి కేశినేని శివనాథ్ పర్యటించారు. కండ్రిక ప్రాంతంలో బాధితుల్ని కలుసుకోగా, అక్కడ కొంతమంది బాధితులకి బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. అనంతరం పాయకాపురం, పైపుల రోడ్డు మీదుగా వాంబే కాలనీ ట్రాక్టర్‌పై వెళ్లారు. ఆ వరద నీటిలో మంత్రి అనగాని ప్రసాద్ ట్రాక్టర్ ను డ్రైవ్ చేయగా చేరో వైపు ఎంపి కేశినేని శివనాథ్, మంత్రి అనిత కూర్చొన్నారు. వాంబే కాలనీలో రెవెన్యూ అధికారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్లు, పచ్చళ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా... వాటిని మంత్రులు అనిత, సత్యప్రసాద్ లతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ బాధితులకి పంపిణీ చేశారు. వరద నీటిలో డ్రైనేజీ వాటర్ కూడా కలవటంతో అక్కడ నివసిస్తున్న ప్రజల బాధలు గమనించిన ఎంపి కేశినేని శివనాథ్ వరద నీరు తగ్గానే డ్రైనేజీ సమస్యకి శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వం పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టామని, వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే నగరానికి వరద విపత్తు వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ఎనిమిది రోజులుగా రేయింబవళ్లు నగరాన్ని సాధారాణ స్థితికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చూరి ప్రసాద్, టీడీపీ మహిళ నాయకురాలు పలగాని భాగ్యలక్ష్మి, టీడీపీ 64వ డివిజన్ అధ్యక్షుడు పరసా అశోక్ బాబు, పార్టీ నాయకులు ధన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వం బుడమేరు పనుల నిలిపివేతతో విజయవాడకు ఈ దుస్థితి

◆గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మండిపాటు



గన్నవరం (చైతన్యరథం): క్రైసిస్ మెనేజ్మెంట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు దారుణమని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తనకు ప్రతిపక్షహోదా ప్రజలు ఇవ్వలేదని వారిపై కక్షకట్టారన్నారు. సింగ్ నగర్ ప్రాంతం వైసీపీకి అనుకూలంగా ఉన్న ప్రాంతమన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 16 మంది పోటీ చేస్తే వారంతా కనపడడం లేదన్నారు. జలాశయాల విషయంలో తండ్రి ఆశయాన్ని జగన్ ముందుకు తీసుకువెళ్లలేదని విమర్శించారు. జగన్ బుడమేరు పనులు ఆపేయడం వల్లే విజయవాడకు ఈ దుస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 16 మంది వైసీపీ వారు ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో వరద వస్తే ఎవ్వరూ రాలేదని.. అలాంటి వారు చంద్రబాబు ఇక్కడే ఉండి సహాయక చర్యలు చేస్తుంటే ఆయన్ను విమర్శలు చేస్తారా అంటూ మండిపడ్డారు. విదేశాలకు వెళదామనుకున్న జగన్ ఇక్కడ ఉండి ప్రజలకు సేవ చేయాలని అలాకాకుండా ఆయన రాజకీయ విమర్శలు చేస్తున్నారన్నారు. రాజకీయాల్లో పవర్ అనేది పవరే అని... పవర్‌లో ఉన్న వారు పిచ్చివాగుడు వాగడం సరి కాదని.... ఇప్పుడు వచ్చి మాట్లాడమనండి అంటూ సవాల్ విసిరారు. బూతులు తిట్టిన వారు అందరూ ఓడిపోయారన్నారు. గత ప్రభుత్వం తెలుగు భాషపై దాడి చేశారన్నారు. వైనాట్ 175 అని తరువాత సిద్ధం అని మీద పడిపోయారన్నారు. రాజకీయాల్లో ఉందాం అనుకుంటే ప్రజాస్వామ్యం పరమావధిగా పనిచేయాలని హితవుపలికారు. సింగ్ నగర్, జక్కంపూడి, అంబాపురంలలో పర్యటించాలని మీడియా ద్వారా వారిని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. అలా కాకుండా సీఎంను విమర్శిస్తే ప్రజలు కూడా హర్షించరని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యానించారు.



# వైసీపీ నుంచి టీడీపీలో 30 కుటుంబాలు

◆పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం): కొత్తచెరువు మండలం కేశాపురం గ్రామానికి చెందిన 30 వైసీపీ కుటుంబాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తాము విశ్వసిస్తున్నామని కాబట్టే నేడు పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.లక్ష్మి నారాయణ రెడ్డి అతని అనుచరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీసీ నూతన సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం మండలం, ఉరిడి పంచాయితీ, పల్లంబారిడి గ్రామంలో కె .గౌరీ శంకర్ ఆధ్వర్యంలో నూతన ఆర్టీసీ బస్ సర్వీస్ ను నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం ప్రారంభించారు. ఈ బస్సు గుమ్మలక్ష్మీపురం నుండి పార్వతీపురం వరకు సేవలందించబడుతుందని ఆమె తెలిపారు. ఆర్టీసీ ప్రయాణమంటే భద్రతకు అధిక ప్రాధ్యానత ఉంటుందని ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమె కోరారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్ నాయక్, సుబ్బలక్ష్మి, యువరాజ్, మన్మధ, ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బ లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు తోడుగా టీడీపీ బీసీ సెల్ నాయకులు

◆60 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

◆తోట్లవల్లూరు మండలంలో ముంపు గ్రామాల ప్రజలకు భరోసా



పామర్రు (చైతన్యరథం): వరదలతో అతలాకుతలమైన ప్రజలకు తామున్నామంటూ తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి నాయకులు, బీసీ సెల్ నాయకులు ముందుకొచ్చారని టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుంటూరు కు చెందిన మల్లెల ఈశ్వరరావు ఆధ్వర్యంలో పామర్రు నియోజకవర్గం తొట్లవల్లూరు మండలం ఐలూరు శివారు ములకలపల్లి లంక గ్రామంలో 60 పైగా కుటుంబాలకు నిత్యావసర సరుకులు పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదేశానుసారం అందించారు. బియ్యం, పప్పులు, వంటనూనె, దుప్పట్లు, కూరగాయలు, రొట్టెలు పాలు మజ్జిగ సహా పలు రకాలైన సరుకుల కిట్లు పంపిణీ చేశారు. ములకలపల్లి లంక గ్రామస్తులకు సరుకులు అందించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరద బాధితుల విషయంలో చూపుతున్న శ్రద్ధ, చిత్తశుద్ధితో పోలిస్తే మాది కేవలం ఉడత సాయం మాత్రమేనన్నారు. వారం రోజులుగా నిద్రాహారాలు మాని వరద బాధితుల విషయంలో చంద్రబాబు చేస్తున్న సేవల్ని కొనియాడారు. చంద్రబాబునాయుడు స్ఫూర్తితోనే ప్రజా క్షేత్రంలో సహాయక చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. వరదల నుండి ముంపు ప్రాంతాల ప్రజలు పూర్తిగా కోలుకునే వరకు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో అండగా ఉంటామన్నారు. ఇప్పటికే రోజూ కనీసం 2వేల మందికి ఆహారం అందిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లి ప్రతి కుటుంబాన్ని ఆదుకునేలా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రతి ఇంటికీ ప్రభుత్వపరంగా సరుకులు అందించామని, మరింత మంది దాతల సాయంతో అవసరమైతే మరోమారు కూడా సరుకులు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర బీసీ భాగం తరఫున కష్టకాలంలో వరద బాధితులకు అండగా నిలిచిన రాష్ట్ర వడ్డెర సాధికార కమిటీ కన్వీనర్ వడ్డే వెంకట్ మల్లెల ఈశ్వర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కుసుమ కుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెల ఈశ్వర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ 29వ వార్డు అధ్యక్షులు ఎస్ఎం సుభాని, గుంటూరు జిల్లా మైనార్టీ నాయకుడు చిన్న సుభాని, స్థానిక తెలుగుదేశం నాయకులు ఈడుపుగంటి లక్ష్మిశ్రీ, గోలి చిన్ని, నేతాజీ, వల్లూరు రాంబాబు, నీలాపు సురేంద్ర, ఇడుపుగంటి చిన్నారి, వీరంకి కృష్ణ, గోరిపర్తి పోతురాజు, డొక్కు నాగయ్య, ఇడుపుగంటి జాన్, అబ్దుల్ సలాం ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లా శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీలో చేరికలు

◆పశ్చిమగోదావరి జిల్లా జెడ్పీటీసీ ఛైర్మన్ భర్త గంటా ప్రసాదరావు

ఏలూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ సమక్షంలో పశ్చిమగోదావరి జిల్లా జెడ్పీటీసీ ఛైర్మన్ భర్త గంటా ప్రసాదరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి వైసీపీ నేతలు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నారన్నారు. విజయవాడలో విపత్తుకు గడిచిన ఐదేళ్లలో జగన్ అండ్ కో చేసిన అరాచకాలే కారణమన్నారు. బుడమేరుకు లాకులు పెట్టకుండా కబ్జా చేశారని అన్నారు. విశాలంగా ఉండే బుడమేరును కబ్జాలు చేసి పిల్ల కాలువలా మార్చేసింది వైసీపీ వాళ్లేనని వ్యాఖ్యానించారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు ఓ ముఖ్యమంత్రి ఇంత బాధ్యతగా వ్యవహరిస్తుంటే దానిని వైసీపీ తప్పుపట్టడం నీచ రాజకీయాలకు పరాకాష్ట అని పల్లా శ్రీనివాస్ ధ్వజమెత్తారు.